నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 27 జూన్ 2024 | www.navatelangana.com

కుటుంబానికి భారమయ్యానని యువ కూలీ బలవన్మరణం



నవతెలంగాణ-దుబ్బాక

ఆరోగ్యం సహకరించకపోవడం కుటుంబానికి భారమయ్యానన్న మనోవేదన తీవ్రమై ఓ యువ కూలీ బలవన్మరణానికి పాల్పడ్డారు.ఈ ఘటన భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది.ఏఎస్ఐ బిక్యా నాయక్ తెలిపిన వివరాలు ఉన్నాయి.ఇదే గ్రామానికి చెందిన వెల్పుల మహేష్ (40) కూలీ పనులు చేస్తూ భార్య,ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు.కొంతకాలంగా మహేష్‌కు పక్షవాతం వచ్చి కుడికాలు,చేయి పనిచేయడం లేదు.దీంతో ఆసుపత్రి ఖర్చులు ఎక్కువై,కుటుంబ పోషణ బారమవడం చూసి తాను బ్రతికి వ్యర్థమని తరచూ బాధపడేవాడు.ఈనెల 25వ తేది రాత్రి 9:30 గంటల సమయంలో బయటకు వెళ్లొస్తానని చెప్పి ఎంతకీ తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా సమీపంలోని పశువుల కొట్టంలో మహేష్ ఉరేసుకుని మరణించాడు.మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో రైతు మృతి



నవతెలంగాణ-కొండపాక

వంట సాగు కోసం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన రైతు గుండెపోటుకు గురై తిరిగిరాని లోకాలకు వెళ్లిన హృదయ విధారక ఘటన దుద్దెడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొంక ప్రభాకర్ (60) అనే రైతు నంగునూరు మండలం జాలపల్లి గ్రామంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వానాకాలం వంటసాగుతో పాటు,వరి నారుమళ్ళ సస్యరక్షణకు బుధవారం ఉదయం పొలం పనులకు వెళ్ళాడు. మధ్యాహ్నం వరకు తీరికలేని పనులు చేస్తూ చెట్టు కింద సేద తీరాడు. ఒక్కసారిగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దివంగత కొంక ప్రభాకర్ దుద్దెడ చేనేత సహకార సంఘం డైరెక్టర్‌గా గతంలో పదవి బాధ్యతలు నిర్వర్తించాడు. గ్రామంలోని పదిమందికి తలలో నాలుకలా ఉండి, ఆప్యాయంగా పలకరించే ప్రభాకరు మృతి తీరని లోటని స్థానికులు పేర్కొన్నారు. రైతు అకాల మరణంతో ఆ కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి.

రాజధాని ప్రజల తాగునీటికి మల్లన్న జలం

- కార్యచరణ ప్రారంభం

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ గుండెకాయ అయినా రాజధాని హైదరాబాదుకు తాగునీటి కష్టాలను తీర్చేందుకు కసరత్తు చేస్తుంది. ఇందులో బాగుందని హెచ్ఎండీ అధికారులు మల్లన్న సాగర్ ప్రాజెక్టును ఇటీవల సందర్శించారు. మొదటగా కొండపోచమ్మ నుంచి తరలించాలని భావించినప్పటికీ సాధ్యాసాధ్యాలు ఆలోచన చేసి మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి రాజధానికి తాగునీరు అందించాలని ప్రతిపాదన చేసి కార్యచరణ ప్రారంభిస్తున్నారు. నగరానికి ప్రస్తుతం కృష్ణ, మంజీర నదులు, ఎల్లంపల్లి బ్యారేజీతో పాటు గండిపేట రిజర్వాయర్ల నుంచి మంచినీటి సరఫరా జరుగుతున్నది. రోజురోజుకూ పెరుగుతున్న నగర నీటి అవసరాలను అంచనా వేస్తూ.. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ (హెచ్ఎండబ్ల్యూఎస్) ఆయా వనరుల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నది. ఇందులో భాగంగానే జంటనగరాల్లోని వివిధ ప్రాంతాల్లో తాగనీటి పరిష్కారం కోసం గోదావరి సుజల స్రవంతి పథకాన్ని పన్నెండేళ్ల క్రితమే రూ.3,375 కోట్ల అంచనాల వ్యయంతో పనులు చేపట్టి పూర్తి చేశారు. కరీంనగర్ జిల్లా ఎల్లంపల్లి బ్యారేజీ నుంచి 10టీఎంసీల నీటిని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఇందుకోసం 186 కిలోమీటర్ల మేర పైపులైన్‌ను విస్తరించారు. మేడ్చల్ జిల్లా శామీర్పేట్ సమీపంలోని ఘనపూర్ వద్ద నిర్మించిన డబ్ల్యూటీపీ ద్వారా మంచినీటిని నగరంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రతినిత్యం ఈ లైన్ ద్వారా 735 ఎంఎల్ నీటి సరఫరా జరుగుతున్నది.

300ఎంఎల్ నీరు..

ఇందులో సిద్ధిపేట,జనగామ,యాదాద్రి, మేడ్చల్, మెదక్ జిల్లాల మిషన్ భగీరథ పథకం అవసరాల కోసం సుమారుగా 300ఎంఎల్ నీటిని వాడుకుంటున్నారు. మిగతా నీరు హైదరాబాద్ నగర అవసరాలకు వెళ్తుంది. ఈ





లైన్ పై కొండపాక, ప్రజ్ఞాపూర్ వద్ద సిద్దిపేట, జనగామ జిల్లాల అవసరాల కోసం నీటిని ట్యాపింగ్ చేస్తున్నారు. ఘనపూర్ డబ్ల్యూటీపీ వద్ద నుంచి యాదాద్రి, మేడ్చల్ జిల్లాలకు పంపుతున్నారు. కొన్ని నెలలుగా మల్లన్నసాగర్ నుంచి భగీరథ పథకాన్ని కొత్తగా తీసుకొచ్చి దీని ద్వారా నీటిని సిద్ధిపేటతోపాటు మరికొన్ని జిల్లాలకు ఉపయోగిస్తున్నారు. ఇందుకోసం కొండపాక మండలం మంగోల్ వద్ద రాష్ట్రంలోనే అతి పెద్దదిగా 540ఎంఎల్ సామర్థ్యంతో డబ్ల్యూటీపీ పనులు పూర్తి చేశారు. ఈ పథకానికి రూ.1200కోట్లు వెచ్చిం చారు. ఈ క్రమంలోనే నగరం లైన్ పై కొండపాక, ప్రజ్ఞాపూర్ వద్ద ఉన్న ట్యాపింగ్లను త్వరలోనే పూర్తిగా మూసివేయనున్నారు.

హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ సందర్శన...

హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ సుదర్శన్ రెడ్డి పాటు, ఈడీ డైరెక్టర్లు ఇటీవల మల్లన్నసాగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి నుంచి ప్రస్తుతం నగరానికి వెళ్తున్న ఎల్లంపల్లి లైన్‌ను సమాంతరంగా మరో కొత్త పైప్లైన్ నిర్మించాలని నిర్ణయించారు. మల్లన్న సాగర్ నుంచి మేడ్చల్ జిల్లా ఘనపూర్ వరకు సమారుగా 805లోమీటర్ల మేర 4 డయామీటర్ల పైప్లైన్ నుంచి నిర్మించి అక్కడ ప్రత్యేక డబ్ల్యూటీపీ(వాటర్ ట్రీటిమెంట్ ప్లాంట్) నిర్మించాలని నిర్ణయించారు. అక్కడి నుంచి గండిపేటకు ఔటర్ రింగ్ రోడ్డు గుండా పైప్ లైన్ నిర్మించి అక్కడి నుండి డబ్ల్యూటీపీ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. వీటి ద్వారా ఏటా 10 టీఎంసీల నీటిని మంచినీటి అవసరాలకు వాడుకోవాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఇది కాకుండా ఏటా 5 టీఎంసీల నీటిని మూసినది ప్రక్షాళన,సుందరీకరణ కోసం వాడుకోవాలని కూడా నిర్ణయించారు. దీనికి ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు.కొండపోచమ్మసాగర్ నుంచి హైదరాబాద్‌కు మంచినీటిని తరలించాలని ముం దుగా భావించారు. కానీ ఈ రిజర్వాయర్ సామర్థ్యం కేవలం 15 టీఎంసీలు మాత్రమే కావడం వల్ల నిరంతరం నీటిని తరలించడానికి అవరోధాలుంటాయని గుర్తించారు. ఈ క్రమంలోనే తాజాగా మల్లన్నసాగర్ నుంచే నీటిని తరలించాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ రిజర్వాయర్ను 50టీఎంసీల సామర్థ్యంతో నిర్మించగా పలు జిల్లాల్లో సాగునీటి కొరత తీర్చబోతున్నది. అంతేకా కుండా ఇందులో ఏటా 10టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వాడుకోవాలని నిర్ణయించారు..



కేవీపీఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పుల్కల్

వచ్చేనెల 6, 7 తేదీల్లో జరగబోయే కేవీపీఎస్ ఉద్యమ చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం చౌటకూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనే కార్యకర్తలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం రిజర్వేషన్ల అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా కమిటీ సభ్యులు గంగారాం, ఆయా గ్రామాల కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా పోచారం రాములు

నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా పోచారం రాములుకు నియామక పత్రాలను సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పోచారం రాములు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నర్సాపూర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవల్లీలోని ఆయన ఫామ్ హౌస్‌లో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎమ్మెల్యే సునీత రెడ్డి చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌ను కలిసిన వారిలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్,నాయకులు రమేష్ నాయక్, షేక్ హుస్సేన్ ఉన్నారు.

విద్యా హక్కు చట్టం అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడం జరిగిందని ఏబీవీపీ నాయకుడు చంద్ర కుమార్ అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాల అఘాయిత్యాలు రోజురోజుకు పెరుగుతున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలను బందు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తే పేద విద్యార్థులకు ఎంతగానో మేలు చేకూరుతుందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్ , నాగరాజు పలువురు పాల్గొన్నారు.

అధ్వానంగా మారిన రోడ్లు

- నిధులు మంజూరైన ప్రారంభం కానీ రోడ్డు పనులు
- త్వరలో మల్లుపల్లి నుండి విరెడ్డిపల్లి రోడ్డు పనులు పూర్తి చేయాలి
- ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించిన ధర్మ సమాజ పార్టీ నాయకులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారినా కూడా పట్టించుకోవడంలేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చందు మండిపడ్డారు. మిరుదొడ్డిలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి మండలంలో గుంతల మయంగా మారిన రోడ్లపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలకు వెళ్లే రోడ్లకు నిధులను మంజూరు చేసినప్పటికీ కూడా ఇప్పటి వరకు పనులు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కూడా గుంతల మయంగా మారిన రోడ్లకు మోక్షం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలుగా మారిన రోడ్లతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అక్బర్పేట భూంపల్లి మండల అధ్యక్షులు మల్లేశం, రాకేష్ తదితరులున్నారు.

వైద్యశాల పని విధానంలో మార్పు రావాల్సిందే

- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- కమ్యూనిటీ వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వ వైద్యశాలల సేవలు సామాన్య ప్రజలకు, రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని.. ఆ దిశగా ఆసుపత్రుల పని విధానంలోనూ మార్పులు జరగాల్సిందేనని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో ఉన్న విభాగాలు అన్నింటిని పరిశీలించి ఆయా విభాగాల్లో తీసుకోవాల్సిన మార్పులు గురించి సూపరింటెండెంట్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ నాగరాజ్ పాటిల్‌కు ఆదేశించారు. వైద్యశాలలో ఎంతమంది వైద్యులు ఉన్నారు.. అందులో డ్యూటీ సమయాలు ఏంటి, అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అనంతరం రోగుల వద్దకు వెళ్లి నేరుగా మాట్లాడి.. వైద్యులు అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు. పారిశుధ్యం లోపించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యులు ప్రతీరోజు బయోమెట్రిక్ హాజరు వేయాల్సిం దేనని.. అలా చేయని వారి నివేదికను తక్షణమే పంపించా లని ఆదేశించారు. కాగా కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో వైద్యులు



ఒక్కసారిగా ఉలికిపడ్డారు. 15 రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు వైద్యశాలను తనిఖీ చేసి.. వైద్యుల పని విధానం పట్ల సమీక్ష నిర్వహించారు. పలువురికి షోకాజులు నోటీసులు సైతం అందజేసి.. అటెండెన్స్ రిజిస్టర్‌ను జిరాక్స్ తీసి కలెక్టర్‌కు పంపించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా డిప్యుటేషన్లు రద్దు చేస్తే.. ఇక్కడి రోగులకు ఉత్తమమైన సేవలు అందుతాయని రాతపూర్వకంగా కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకున్న కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి శాఖల వారిగా నేరుగా పరిశీలించారు. మరోపక్క కలెక్టర్ ఆకస్మిక తనిఖీ పట్ల రోగులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడైనా రోగులకు మెరుగైన వైద్యం అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

క్లినిక్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద శ్రీ బాలాజీ హాస్పిటల్స్ సూపర్ స్పెషాలిటీ ఓపిడి క్లీనిక్‌ను మంత్రి దామోదర్ రాజ నర్సింహ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. 20 ఏండ్లుగా సంగారెడ్డి పరిసర ప్రాంతాల ప్రజలకు 24/7.. తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం అందజేస్తున్న డా. శ్రీధర్‌ని మంత్రి అభినందించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొట్టమొదటి అడ్వాన్స్‌డ్ క్యాత్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి.. ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రజలకు ఉచిత కార్డియాలజీ సేవలు అందిస్తున్న ఏకైక హాస్పిటల్ శ్రీ బాలాజీ హాస్పిటల్ అని కొనియాడరు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ చైర్మెన్ నిర్మలా జయప్రకాష్ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ఓ గాయత్రి దేవి, బాలాజీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.శ్రీధర్, డా.లక్ష్మి శైలజా, డా.సందీప్ కుమార్‌రెడ్డి (ఆర్థోపెడిక్), డా.శ్రవణ(ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్), డా.పవన్ కుమార్(సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్), డా.వేణుగోపాల్ (కార్డియాలజిస్ట్), డా. శ్రావణి(జనరల్ ఫిజిషియన్), డా.అక్బర్ అండ్ టీం (ఎమర్జెన్సీ మెడికల్), డా. శ్రీమన్ నారాయణ అండ్ టీం (అనస్థీషియా అండ్ క్రిటికల్ కేర్), జనరల్ మేనేజర్ నవీన్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చిట్కుల్ పెద్దచెరువులో భారీ సంఖ్యలో చేపలు మృత్యువాత

- చుట్టుపక్కల నుంచి వచ్చే రసాయన పదార్థాలే కారణమా?
- శాంపిల్స్‌ను సేకరించిన మత్స్య శాఖ అధికారులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

వంద ముదిరాజ్ కుటుంబాలు ఆ చెరువుపై, చెరువులో పెరిగే చేపలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కొన్నేళ్ల నుంచి చేపలను అమ్ముకుంటూ బతుకుతున్న ఆ ముదిరాజ్ కుటుంబాల్లో ఉన్న ఫలంగా పిడుగు పడ్డట్టయింది. ఏమైందో ఏమో తెలియదు కానీ ఒక్కసారిగా చెరువులోని చేపలన్నీ చనిపోయి ఒడ్డుకు చేరుకున్నాయి. దాంతో వారు తీవ్ర ఆవేదన చెందుతూ ప్రభుత్వమే కాపాడాలని వేడుకుంటున్నారు.

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని 230 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువులో భారీ సంఖ్యలో చేపల మృత్యువాత పడ్డాయి. రెండు రోజుల క్రితం ఒక్కొక్క చేప చనిపోతూ రాగా బుధవారం ఉదయం టన్నుల కొద్ది చేపలు మృత్యువాత పడి ఒడ్డుకు చేరాయి. ఇస్నాపూర్, చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చే రసాయన వ్యర్థ పదార్థాలు చెరువులో కలవడం వల్లన, మరే ఇతర కారణాలతోనా చేపలు మృతి చెందాయో ముదిరాజ్



లకు అర్థం కావడం లేదు. మత్స్య శాఖ అధికారులు పెద్ద చెరువు వద్దకు చేరుకుని చేపల మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు శాంపుల్స్ ను సేకరించారు. సుమారు 10 టన్నులకు పైగా చేపలు మృతి చెంద డంతో కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఈ చెరువుపైనే ఆధారపడి వంద ముదిరాజ్ కుటుంబాలు జీవిస్తున్నాయని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ... తాను అందుబాటులో లేనందున అక్కడకి వెళ్లలేకపోయానన్నారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అంచనా వేయాలని కోరినట్లు చెప్పారు. మత్స్య కార్మికులు ఎవరూ అధైర్య పడొద్దని, తాను అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు.

చిమ్నపూర్ పంచాయతీ రికార్డుల తనిఖీ



నవతెలంగాణ-కంది

మండలంలోని చిమ్నపూర్ గ్రామపంచాయతీ రికార్డులను కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్స్ (సీసీఆర్) బృందం తనిఖీ చేసింది. పంచాయతీలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు, పాల్పడుతున్నారని సీసీఆర్ దృష్టికి రావడంతో వెంటనే తనిఖీలు చేపట్టింది. గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన కోసం 20.06.2023న జిల్లా మెజిస్ట్రేట్ (కలెక్టర్)కు కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్స్ తరపున దరఖాస్తు చేశారు. దాంతో మంగళవారం రోజున పంచాయతీలో తనిఖీలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రభు స్టేట్ సెక్రెటరీ రికార్డు ఇన్‌స్పెక్షన్స్ వింగ్ పరిశీలనలో సీసీఆర్ బృందం మరియు పోలీసు ప్రొటెక్షన్ తో కలిసి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 2(జే) 1 ప్రకారం రికార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో గుర్తించిన పూర్తి ఆధారాలను జిల్లా మెజిస్ట్రేటివ్‌కు, డీపీఓకు నివేదిక ఇస్తామని బృందం తెలిపింది. ఈ ఇన్‌స్పెక్షన్‌లో ఎండి అహ్మద్, ప్రెసెంట్ మీడియా సెక్రెటరీ,చరణ్ కాంత్ రికార్డు ఇన్‌స్పెక్షన్ స్టేట్ సెక్రెటరీ, వై.ప్రసాద్ సెంట్రల్ ఐడీకార్డ్స్ ఇంచార్జి, అశోక్ కుమార్ కాకర్ల. హైదరాబాద్ జోనల్ సెక్రెటరీ, స్టేట్ జాయింట్ సెక్రెటరీ, మణికంఠ స్టేట్ అడ్వైజర్ కమిటీ సెక్రెటరీ, మోహన్ దాస్ ప్రెస్ అండ్ మీడియా సెక్రెటరీ, అశోక్, మైపాల్, సుభాష్ పాల్గొన్నారు.

దళితుల భూమి కబ్జాపై చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన దళితుల భూములు ఆక్రమించుకుంటున్న రామచంద్రారెడ్డిపై చర్యలు తీసుకొనుటకై ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతి పత్రం అందజేయడం జరిగిందని మెదక్ జిల్లా




ఎమ్మార్పీఎస్ టీజీ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, జనగామ స్వామి అన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కే. వెంకటాపూర్ దళితుల భూమి 1975 సీలింగ్ యాక్ట్ ప్రకారం ఇచ్చినటువంటి ప్రస్తుతం సాగు చేసుకుంటున్న 12 ఎకరాల 20 గుంటల భూమిని దళిత కుటుంబాలకు న్యాయంగా వారికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఆ యొక్క భూమిలో నాలుగెకరాల భూమిలో సాగు చేస్తున్నారు దళితులకు మిగతా రావాల్సిన భూమి రామచంద్రా రెడ్డి అధికారులకు పోలీసులకు డబ్బులు ఇస్తూ వారిని ప్రలోభాల గురి చేస్తూ 8ఎకరాల పట్టా చేసుకోవడం జరిగింది. ఆ యొక్క భూమి అప్పటి ప్రభుత్వం పట్టాలు అందజేసిన దౌర్జన్యంగా అక్రమంగా అన్యాయంగా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకొని కేసులు చేయడం జరుగుతుందన్నారు. ఈ గ్రామానికి చెందిన దళితులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అట్టి వ్యక్తిపై చట్టారిత్యా చర్యలు తీసుకుంటూ కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన 12 ఎకరాల 20 గుంటల భూమిని అతని నుండి స్వాధీనం చేసుకొని ఇప్పించగలరని కే వెంకటాపూర్ దళితులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

గంజాయి తరలిస్తున్న యువకులు అరెస్ట్

- ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-రాయపోల్



గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 900 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం మూడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ ఎక్స్ రోడ్‌లో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు దొనపల్లి రాజు, పిట్ల నవీన్, తొర్రి దర్శన్‌లను పట్టుకొని విచారించగా వారి వద్ద నుండి 900 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో హోటల్లు, కల్లు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు గంజాయి కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళ్తున్నారో వారి కదలికలపై దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలలో ఇతర ప్రదేశాలలో గంజాయి కలిగి ఉన్న విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకొని గంజాయి స్వాధీనం చేసుకున్నందుకు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, ఏఎస్ఐ సాయిలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రమేష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపాల్టీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారికి ఫిక్స్‌డ్ వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 60ని విడుదల చేసి.. కేటగిరీల వారీగా వేతనాలను రూ.15,600, రూ.19,600 అలాగే రూ.22,750గా నిర్ణయించిం దన్నారు. ఆర్థిక శాఖ విడుదల చేసిన గవర్నమెంట్.. ఆర్డర్ల ప్రకారం వివిధ కేటగిరీలకు వేతనాలు అమలు చేయకుండా జీవో నెంబర్ నాలుగు విడుదల చేసి గంపగుత్తగా అందరికీ ఒకే వేతనాన్ని వర్తింప చేస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. దాంతో మున్సిపాల్టీలో పనిచేస్తున్న పబ్లిక్, నాన్ పబ్లిక్ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. జరిగిన తప్పిదాన్ని సరిదించుకోవాల్సిన సమయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జీవో ఆర్టీ నెంబర్ 970 విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం పొందుతున్న వేతనాలను తగ్గిస్తూ ఆదేశించారని.. ఈ నిరయాన్ని వ్యతిరేకిస్తూ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర మున్సిపల్ సెక్రెటరీకి జీవోను సవరించాలని కోరామన్నారు. దాంతో 970 సవరణ చేసి జీవోఆర్టి నెంబర్ 10, 37ను విడుదల చేసి జీవనంబర్ 60



మరియు జీవో నెంబర్ 63లో నిర్ణయించిన కేటగిరీల వారిగా వేతనాలు అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. కానీ ఇప్పటివరకు వీటిని అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. అలాగే కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని.. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. దహన సంస్కరణలకు రూ.30,000 ఇవ్వాలన్నారు. వయసు మిరి అనారోగ్యానికి గురైన కార్మికుని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు మరియు వారి కుటుంబంలోని వారసులకు ఉద్యోగం కల్పించాలన్నారు. ఇలాంటి పలు డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, మున్సిపల్ కార్మికులు కుమార్, రాజు, రవి, ఏసు సాయిలు, శకుంతల, చంద్రకళ, లక్ష్మీ, సాయమ్మ తదితరులు ఉన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మందిని బైండోవర్

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, బైరాన్‌పల్లి, గ్రామాలలోని వాగులో నుండి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్న 13 మందిని బుధవారం తహసిల్దార్ శ్యామ్, ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు.బైండోవర్ అయిన వారిలో జాలపల్లి గ్రామానికి చెందిన బందారం సాగర్, మెతుకు జగన్ మోహన్ రెడ్డి, దాసరి రాకేష్, అల్లాడి రాజు, బైరాన్ పల్లికి చెందిన బండి బాలరాజు, నందన బోయిన రఘువర్ధన్, నాగిల్ల గణేష్, నందన బోయిన నరేష్, పెరక సంపత్, బైరి స్వామి, పండుగ కనకరాజు, బత్తిని రాజ్ కుమార్, పండుగ సాంబరాజులు ఉన్నారు వీరు మరోసారి అక్రమ ఇసుక రవాణా చేస్తే లక్ష రూపాయల జరిమానా విధించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

జిల్లా ఎస్టీ సెల్ వైస్‌చైర్మెన్ నాగు చౌహాన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని శేఖాపూర్‌తాండాకు చెందిన నాగు చౌహాన్‌ను ఇటీవలే ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మెన్‌గా ఎన్నుకున్న సందర్భంగా.. బుధవారం జహీరాబాద్‌లోని ఫిల్మ్ ఇండస్ట్రీ రాష్ట్ర చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి నివాసంలో నాగు చౌహాన్‌ను పులమాల శాలవాతో ఘనంగా సన్మానించారు. గిరిజన జాతి కోసం తాము పాటుపడాలని.. ఎల్లప్పుడు గిరిజనల సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని గిరిధర్‌రెడ్డి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే స్కీమ్స్‌లో పేద గిరిజనులను గుర్తించి వారికీ లబ్ది చేకూరేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు రాములు నేత, మోతిరామ్, మల్లారెడ్డి, మహమ్మద్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

నవతెలంగాణ-హత్నూర



మండలం కేంద్రమైన హత్నూరలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్‌గూడ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చిందని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు తెలిపారు. ఉచిత కంటి పరీక్షతో పాటు, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. క్యాంపునకు 387 మంది రోగులు చూయించుకోగా ఆపరేషన్ చేయించుకోవడానికి 15 మంది ముందుకు వచ్చారన్నారు. ఉచితంగా క్యాంపు ఏర్పాటు చేసి ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన శంకర ఆసుపత్రిని అభినందించారు. క్యాంపు ఏర్పాటుకు సహకరించిన శంకర కంటి ఆసుపత్రి వారికి, క్యాంపునకు వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ విజయ్, డాక్టర్ షాహద్, జస్లిన్, కార్తిక, వైస్ ఎంపీపీ పండుగ రవికుమార్, మాణిక్యరెడ్డి, శ్రీకాంత్‌రావు, పాష, మాజీ జెడ్పీటీసీ ఆశయ్య, గొల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-సంగారెడ్డి



డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ భాస్కర్ హెచ్చరించారు. సంగారెడ్డి పట్టణంలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. ఈతనిఖీల్లో ఎస్సై, కానిస్టేబుల్‌లు ఉన్నారు.

హుక్కా పాట్స్ స్వాధీనం



నవతెలంగాణ-రాయికోడ్

పాన్‌డబ్బాలో ఏర్పాటు చేసిన హుక్కా పాట్స్‌ను పోలుసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాయికోడ్‌లో బుధవారం తనిఖీలు నిర్వహించగా.. మోసిన్ అలీ షా తన పాన్‌షాప్‌లో నిషేదించబడిన హుక్కా నడుపుతూ పట్టుబడ్డాడన్నారు. అతని వద్ద నుంచి హుక్కా మిషన్-2, హుక్కా రుచి-3, రుచి పెట్టెలు-23, ఫైర్ బాక్స్-1, ఎస్సే 999-01 పాకెట్, తంబక్ 5 పాకెట్, ఇటుక బొగ్గు 4 పెట్టెలు, బొగ్గులు, పాన్ బహార్ 20, స్వాధీన పర్చుకున్నామన్నారు.

పుట్టినరోజు సందర్భంగా నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల గ్రామానికి చెందిన మైత్రీ ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని నల్లవల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. గుమ్మడిదల గ్రామ పంచాయతీ పారిశుధ్య మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ సభ్యులు మండలి రాము సాగర్, వినోద్, పంచలింగాల స్రవంత్ రెడ్డి, మిరియాల శేఖర్, శివ, మన్నే దేవేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

నూతన పంచాయితీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ- కొండాపూర్

తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ కొండాపూర్ మండల నూతన కార్యవర్గం ఎన్నికల్లో మరొకసారి మండలాధ్యక్షులుగా కిషోర్ పవర్‌ని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. అలాగే జన రల్ సెక్రెటరీగా వనజను, కోశాధికారిగా రవి తేజను ఎన్నుకున్నారు. అధ్యక్షులు కిషోర్ పవర్ మాట్లాడుతూ.. కార్యద ర్శులకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా.. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యారంగంపై సర్కార్‌ది సవతి తల్లి ప్రేమ

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్యారంగంపై రేవంత్‌రెడ్డి సర్కార్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల పవన్ కుమార్ ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, పాఠశాలల్లో మౌలిక సదు పాయాలు కల్పించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం పాఠశా లల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. అనంతరం ఏబీవీపీ మేకల పవన్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశా లలు ప్రారంభం అయ్యి పది పదిహేను రోజులు పూర్తయిన నేటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఫీజులను నియ ంత్రించడంతోపాటు.. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు సాత్విక్, రోహిత్, నిహంత్, ప్రణీత్ పాల్గొన్నారు.



కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్, మార్డి గ్రామంలో నిర్వహించిన పాఠశాలల బంద్‌లో ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్, బీజేపీ మండలాధ్యక్షుడు యెన్నం అనిల్ ఒడ్డి పాల్గొని మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అరవింద్, పండరి, విఠల్, రాములు పాల్గొన్నారు.



గుమ్మడిదల : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు బంద్ పాటించాయి. ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణతో పాటు.. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శివ, మణి కంఠ, వినయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ పోరాట ఫలితమే 123 జీ.ఓ రద్దు

నిమ్జ్ ఒకప్పటి ప్రభుత్వ అద్భుత ఆలోచన...

- కోర్టుకు వెళ్లని రైతులకు లీగల్ ఒపీనియన్ తీసుకొని న్యాయం చేస్తాం
- యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కృషి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-ఝరాసంగం



'జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి(నిమ్జ్) ఏర్పాటు ఆనాడు పాలక పక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుత ఆలోచన, కాంగ్రెస్ పోరాట ఫలితమే గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీ.ఓ 123 రద్దు' అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని వాసవీ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన నిమ్జ్ భూ నిర్వాసితుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2017-2018లో మల్లన్న సాగర్ ముంపు బాధితులకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించకుండా జీఓ నెంబర్ 123 ప్రకారం ఇవ్వాలని చూస్తే.. ఆ రైతులకు అండగా నిలిచి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని పోరాటం చేసినట్టు గుర్తు చేశారు. ఇక్కడి రైతులు సైతం ఆ జీఓ రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించడంతో కోర్ట్ ప్రభుత్వ, పట్టా, కల్టివేషన్ భూములకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సమానంగా నష్ట పరిహారం చెల్లించాలని చెప్పిందని అందుకు 269 మంది లబ్దిదారులకు చెందిన 500 ఎకరాలకు రూ.22 కోట్ల నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. మిగిలిన 1000 మంది లబ్దిదారులకు సంబందించిన 900 ఎకరాలకు న్యాయ సలహా తీసుకుని ముందుకు పోతామన్నారు. నిమ్జ్ ప్రాజెక్ట్ కాస్ట్ రూ.45 నుంచి రూ.50వేల కోట్ల వరకు అవుతుందని.. ప్రాజెక్టో పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 2.50లక్షల ఉద్యోగాలు వస్తాయని.. 1.20 లక్షల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ప్రాజెక్ట్ అభివృద్ధికి ముఖ్యంగా ఇక్కడి యువత పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకుని ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ప్రభుత్వ పక్షాన యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఐటీఐలకు ఆధునిక సాంకేతికతను జోడించి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారని యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.ప్రభుత్వం పథకాల అమలకు కమిట్మెంట్తో ముందుకు సాగుతుందని ఆరు గ్యారెంటీలతో పాటు రైతులకు ఇచ్చిన హామి ప్రకారం 31 వేయిల కోట్ల రైతు రుణమాఫీ త్వరలో చేయనున్నామన్నారు. ముందుగా కేతకి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్) ప్రాజెక్టు కింద ఝరాసంగం, న్యాల్కల్ మండలాల్లో 17 గ్రామాల్లో భూసేకరణ చేయడం జరుగుతుందన్నారు. నిమ్జ్ పారిశ్రామిక ప్రాంతం రావడం చాలా అదృష్టకరమన్నారు. నిమ్జ్ సంబంధించిన భూసేకరణ వేగవంతం చ్చేయాలని పేర్కొన్నారు. పరిశ్రమలు త్వరగా వస్తే ఉపాధి త్వరగా అందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. నిమ్జ్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని.. మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లిస్తే ముందుకు వస్తారన్నారు. భూముల కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మంత్రికి సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు నాగలక్ష్మి, రవీందర్రెడ్డి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్రావు,మాజీ మంత్రి చంద్రశేఖర్, ఆర్డీఓ రాజు, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, జెడ్పీటీసీ వినీల నరేష్, ఎంపీపీ దేవదాస్, ఎంపీటీసీ సంగీత గుండప్ప, నాయకులు హనుమంతరావు పాటిల్, శంకర్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలు..

నవతెలంగాణ-జోగిపేట

అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బుధవారం ర్యాలీలు నిర్వహించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లోని పుర వీధుల్లో ర్యాలీగా వెళ్లి.. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. మత్తు పదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని సీఐ, ఎస్‌లు ఈ సందర్భంగా చెప్పారు.

జోగిపేట పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారినపడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.వాటి నిర్మూలనకు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ-2 మొగులయ్య, ఏఎస్ఐగౌస్‌ఉద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం హనుమాన్ టెంపుల్ నుంచి గాంధీ విగ్రహం మీదుగా కొత్త బస్టాండ్ సెంటర్ వరకు పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం సీఐ గంగాధర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అవుతుందన్నారు. ఈ విష యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి పురవీధుల గుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించేందుకే పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దురఅలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల జోలికి అస్సలు పోవద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. డ్రగ్స్ మాఫియా ప్రజలను నాశనం చేస్తున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే డ్రగ్స్ మాఫియాను తరిమికొట్టాలన్నారు. ఈ చీకటి వ్యాపారాలను కూకటి వేళ్లతో పెకిలించాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు సురేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని బొంతపల్లి గ్రామ ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు .అనంతరం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాల పై సీఐ సుధీర్ కుమార్, ఎస్సై మహేశ్వర్ రెడ్డిలు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలా వాడకంలో యువత మొదటి స్థానంలో ఉన్నారని.. అలాంటి చెడు అల వాట్లకు పోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకుని.. ఆ దిశగా అడుగులు వేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ, ప్రధానోపా ధ్యాయులు రాంబాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ అండ్ కాలేజ్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై పోలీసులు బుధవారం ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిన్నారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయరావు, స్థానిక పోలీసులు, గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో ఏర్పాటు : ఎస్పీ రూపేష్

- డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ, మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమశాఖల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని.. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను నిర్మూలించడానికి డి-ఎన్ఏబి (జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో) ఏర్పాటు చేస్తున్నట్టు ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్-రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారినపడి అనేక మంది విద్యార్థులు, యువత, తమ జీవితాలను కోల్పోవడంతో పాటు.. వారి కుటుంబాన్ని రోడ్డున పడేస్తున్నారన్నారు. ఒక్కసారి డ్రగ్‌కు అలవాటైతే చచ్చేంతవరకు వదిలిపెట్టరని.. కాబట్టి డ్రగ్స్ జోలికి ఎవరూ పోవద్దు అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, భాగస్వామ్యులు కావాలన్నారు. మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్టు గుర్తిస్తే.. వెంటనే జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 8712656777కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమానికి (జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ) రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఎడ్యుకేట్ చేశారు. అనంతరం గంజాయిని, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేస్తామని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ రమేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎక్సైజ్ కమిషనర్ నవీన్ చంద్ర, డీడబ్ల్యూఓ లలిత కుమారి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ అల్లం రాజారెడ్డి, రత్నం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్‌లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశం మాట్లాడుతూ.. యువత అధికంగా మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు దుఃఖాన్ని మిగులు మిగులుస్తున్నారన్నారు. కాబట్టి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాల జోలికి పోవొద్దు అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.

















రైతుల బ్యాంకు ఖాతాలను హెూల్డ్ చేయడం దారుణం

- లీడ్ బ్యాంక్ జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన

నవతెలంగాణ-సంగారెడ్డి



రైతుల బ్యాంక్ ఖాతాలను హెూల్డ్ చేయడం చాలా దారుణమని.. బ్యాంకు ఖాతాలకు పెట్టిన హోల్డ్‌ను వెంటనే ఎత్తివేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో త్రినేత్ర కాంప్లెక్స్‌లో గల లీడ్ బ్యాంకు జిల్లా ఆఫీస్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. అనంతరం బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంక్‌ల్లో అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. బ్యాంకు ఖాతాల్లో పడిన పీఎం కిసాన్, పంట అమ్మిన డబ్బులు, పెన్షన్లు సైతం తీసుకోకుండా ఖాతాలను హోల్డ్ చేశారన్నారు. గతంలో అన్ని బ్యాంకులకు లీడ్ బ్యాంక్ సర్క్యులర్ జారి చేసినా.. అమలు చేయడం లేదన్నారు. రైతులకు రెండు లక్షలరుణమాఫీ చేస్తామని.. ఎవరూ కూడా బ్యాంకులోన్లు కట్టొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పడంతో రైతులెవ్వరు రుణాలు కట్టలేదన్నారు. అయితే క్రాఫ్‌లోన్‌లకు వడ్డీలు కడితేనే ఇతర రుణాలకు వడ్డీలు కట్టించుకుంటామని బ్యాంకులు రైతులను, ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. అందోల్ నియోజకవర్గం వటపల్లి మర్వెల్లి బ్యాంకులో రైతు ఖాతాలకు పెట్టిన హోల్డ్‌లను తొలగించాలని వందలాదిమంది రైతులు బ్యాంకుల ముందు ఆందోళనకు దిగారని.. ఇదే పరిస్థితి నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి, అందోల్, పటాన్చెరు ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున ఉన్నదన్నారు. కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని.. హెూల్డ్ ఎత్తివేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. రైతుల బ్యాంకు ఖాతాలో లావాదేవీలు జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బ్యాంకుల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సింలు, నాయకులు రాజయ్య, నరసింహారెడ్డి, రమేష్ గౌడ్, కృష్ణ, దత్తు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి మొయినోద్దిన్ బహిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందున సీపీఐ(ఎం) నుంచి మొయినోద్దిన్‌ను బహిష్కరిస్తున్నట్టు పార్టీ ఏరియా కమిటీ బుధవారం ఓ ప్రకటన వెలువరించింది. శాఖా కార్యదర్శి సభ్యత్వం నుంచి బహిష్కరించామని.. మొయినోద్దిన్ ఇప్పటినుంచి పార్టీతో ఎటువంటి సంబంధం లేదని పేర్కొంది. పార్టీ నిరంతరం ప్రజా, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం నిస్వార్థంగా కొట్లాడే నాయకత్వాన్ని పార్టీ వదులుకోదన్నారు. కొంతమంది స్వార్థంకోసం పార్టీని వీడుతున్నారని.. అలాంటి వాళ్లను పార్టీ కూడా దూరం పెడుతుందన్నారు.

ప్రధాన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- నూతన జోనల్ కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు డివిజన్‌లో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ నూతన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కోరారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ 22వ సర్కిల్ శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డిని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎస్ఈ శంకర్ నాయక్‌తో కలిసి బుధవారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటం మాట్లాడుతూ.. ఇటీవల నూతన పైప్‌లైన్ కోసం పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ఎం జి రోడ్డు, గాంధీ టీం పార్క్ నుండి చైతన్య నగర్ కాలనీలోని రైస్ మిల్ వరకు, పోలీస్ స్టేషన్ మార్కెట్ రోడ్డు నుంచి రిలయన్స్ పెట్రోల్ బంక్ వరకు రోడ్లు త్రవ్వివేయడం వల్ల రోడ్లంతా గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలిచి, పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని కమిషనర్‌ను కోరారు. అలాగే పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రహదారి విస్తరణ పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పటాన్‌చెరు డివిజన్ ఎక్కువ వైశాల్యం గల ప్రాంతమని ఇక్కడ అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు నివసిస్తున్నట్లు, జనాభా ఎక్కువగా ఉంటుంది కాబట్టి స్థానిక ప్రజల మౌలిక సదు పాయాల కల్పన కొరకు తగినట్టుగా నిధుల మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, వారం రోజుల లోపు స్వయంగా వచ్చి పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రాంతాలను సందర్శించనున్నట్టు ఈ సందర్భంగా చెప్పారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్నబస్తిలో గల మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం వ్యాపారుల సంఘం ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవి, కమిటీ సభ్యులు యాదిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, దిగంబర్, కృష్ణ, శివ, వ్యాపార సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
గురువారం | 27 జూన్ 2024 | www.navatelangana.com

శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలను బుధవారం సరస్వతి మాత ప్రార్థన నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి పాఠశాలను ప్రారంభించారు. పాఠశాల నిర్మాణం పూర్తిచేసిన అనంతరం బుధవారం నుంచి పాఠశాలను ప్రారంభించారు. పెద్ది రెడ్డి, కిష్టా రెడ్డి దాతల సహాయంతో పాఠశాల భావన నిర్మాణానికి పూనుకున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి సత్యం జి సరస్వతి, విద్యాపీఠం తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి పథకమూరి శ్రీనివాస్, శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల కమిటీ చైర్మన్ బాణాపురం రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను అన్ని వసతులతో అందిస్తామని అన్నారు. విద్యా మందిరం పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు నేడు జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

- ప్రధానోపాధ్యాయులు సిహెచ్.విట్టల్

నవతెలంగాణ-నర్సాపూర్



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని నర్సాపూర్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ విఠల్ అన్నారు.నర్సాపూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఎల్ సునీత,వి పూర్ణచందర్,రాజయ్యలకు వీడ్కోలు పలుకుతూ బదిలీపై పాఠశాలకు వచ్చిన బాలకృష్ణ, శ్రీకాంత్ గౌడ్,హేమలత,ఇందిరాలకు స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగరీత్యా చేసిన మంచి సేవలు ఎల్లప్పుడు గుర్తుకుంటాయని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ్యా నాయక్, వీరేశం,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,రమేష్ రాజు, సుచరిత,లక్ష్మణ్, సునీత,పుష్పలత, తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలి

- జెడ్పీటీసీ

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రం నుంచి శాలీపేట్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను బుధవారం జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ నిత్యం నార్సింగి నుంచి శాలిపేటకు చాలా మంది ప్రయానిస్తుంటారని,అటు వైపు వ్యవసాయ పొలాలు ఉన్న వారు కూడా నిత్యం వెళుతుంటారని, సరైన రోడ్డు లేనందు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణం కొరకు రెండు సంవత్సరాల క్రితం నిధులు మంజూరు చేయించామని అన్నారు. కొన్ని కారణాల వల్ల రోడ్డు నిర్మాణం జరగలేదని, ఇటీవల దుబ్బాక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డితో రివ్యూ మీటింగ్‌లో రోడ్డు విషయం ప్రస్తావనకు రాగా, వెంటనే ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం 17 లక్షల నిధులతో నార్సింగి నుంచి శాలిపేట్ వరకూ రోడ్డు నిర్మాణం జరుగుతుం దని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడ కల్వర్టులు నిర్మించాల్సి వస్తుందని నేడు పరిశీలించారన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాల ప్రకారం చేయాలని, రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కాంట్రా క్టర్ ను జెడ్పీటీసీ సూచించారు. రోడ్డు పనుల సందర్శనలో కృష్ణా రెడ్డి తో పాటు తూముల కిష్టారెడ్డి, దాయం నరేష్, మ్యాతరి సిద్ధ రాములు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని హవేలి ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ మాదక ద్రవ్య వినియోగం ఎక్కువ కొనసాగుతుందని, ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు నేరుగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హవేలి ఘనాపూర్ ఏఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ -కౌడిపల్లి



అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు జగదీశ్వర్, కృష్ణమూర్తిలు విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే దుష్ఫలితలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్, కృష్ణమూర్తిలు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వారన్నారు. అనంతరం కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత గ్రామంలోని వీధివీధిన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, కవిత, కృష్ణవేణి, దీపిక, లక్ష్మీనారాయణ, పీఈటీ కృష్ణగౌడ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

- సిఐ జాన్ రెడ్డి యువత

నవతెలంగాణ- నర్సాపూర్



మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి సూచించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో మాదాకద్రవ్యాలను నిర్మూలించాలని విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ యువత మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుష్పరాజ్, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు.

తూప్రాన్ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-తూప్రాన్




అఖిల భారత్ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నేడు పాఠశాలలు, కళాశాలలు బంద్ పిలుపుమేరకు తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగింది. మున్సిపల్ పరిధిలోని పాఠశాలల హెడ్మాస్టర్లకు, కళాశాలల యాజమాన్యాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి తూప్రాన్ బీజేపీ మున్సిపల్ శాఖ ఉపాధ్యక్షుడు పోతరాజు నాగరాజు,మధుసూదన్ ఏబీవీపీ మండల శాఖ కన్వీనర్ పోతరాజుశరత్, కో కన్వీనర్ వినయ్ కుమార్,నవీన్ కుమార్,మన్నె సాయికుమార్, బన్నినంద్యాల శంకర్,ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చేసిన సేవలు గుర్తింపును ఇస్తాయి

- మండల నోడల్ అధికారి వెంకటేశం.

నవతెలంగాణ -పెద్ద శంకరంపేట్



ప్రభుత్వ ఉద్యోగులు చేసిన సేవలు అనంతరం గుర్తింపు ఇస్తాయని పెద్ద శంకరంపేట మండల విద్యాశాఖ నోడల్ అధికారి వెంకటేశం అన్నారు. బుధవారం పేట మండల పరిధిలోని చిలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆ సూరి రామచంద్ర చారి వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినప్పుడే జీవితానికే సార్థకత లభిస్తుందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు ఉపాధ్యాయ సిబ్బంది రాజేశ్వరరావు సుభాష్ వేణు శంకర్ శ్రీనివాస్ మారుతి గోపి ప్రసన్న పాల్గొన్నారు.

మైక్రో ఏటీఎం ద్వారా పాసుబుక్ ప్రింటింగ్

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర వద్ద మైక్రో ఏటీఎం ద్వారా పాసు బుక్ ప్రింటింగ్ సేవలు ఈరోజు ప్రారంభిం చడం జరిగింది. ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో ఇదివరకు ఎప్పుడు లేని విధంగా మైక్రో ఏటీఎం ద్వారా సిద్దిపేట రీజియన్ నిజాంపేట బ్రాంచ్ చల్మెడ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర తుమ్మల రమేష్ గారి వద్ద ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు ప్రారంభించామన్నారు. గ్రామంలోని బ్యాంక్ సేవలు లభిస్తాయని అన్నారు. అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్స్ యొక్క సేవలు బ్యాంకు మిత్ర వద్ద సేవలు అందించబడతాయని అన్నారు.అలాగే పాస్ బుక్ ప్రింటింగ్ తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, నిఖిల్, ఐరిక్స్ డిస్టిక్ మేనేజర్ శంకర్, ఛానల్ మేనేజర్ వెంకటేష్ బ్యాంకు మిత్రాలు కిసరి రవి, అవదుత మురళి, కొండల్ గౌడ్, గ్రామ ప్రజలు డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రణాళికలు

- 100 శాతం నమోదు జరిగే విధంగా పగడ్బందీగా చర్యలు
- నాణ్యమైన,గుణాత్మక విద్య సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్





ప్రభుత్వ పాఠశాలలో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రణాళికల రూపొందించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100శాతం నమోదు జరిగే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యా విధానాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని,పాఠశాలల్లో పనిచేసే సైన్స్, మ్యాక్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు గ్రౌండ్ లెవెల్ లెర్నింగ్ పైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలల్లో అమలుపరచాలని ఈ శిక్షణా కార్యక్రమాలు జులై 2వ తేదీ లోపల జరగాలన్నారు. అన్ని ఆవాస ప్రాంతాల్లో పిల్లలు బడిలో చేరారు. అనే విధంగా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్స్ దగ్గర నుంచి సర్టిఫికెట్ వచ్చేనెల 7వ తేదీ వరకు సమర్పించాలన్నారు. పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థుల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుల దగ్గర నుంచి తీసుకొని, ఈ నెల చివరి వరకు అందజేయాలన్నారు. ఏ విద్యార్థి అయినా చదువు మధ్యలో ఆపేసి ఉన్నట్లయితే అటువంటి వారిని మండల విద్యాశాఖ అధికారులు గుర్తించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. 1వ తరగతి నుంచి, 5వ తరగతి నుంచి పదవ తరగతులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో చేరి వివిధ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న పిల్లలకు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన అందించాలని, తద్వారా సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. వీటికి సంబంధించి జూలై 4వ తేదీ ఉదయం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్‌కు విరిగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక బోధన ఏర్పాటు చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజీరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు మెదక్ నర్సాపూర్, కోఆర్డినేటర్లు సుదర్శన్ మూర్తి, సతీష్, నవీన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి













నవతెలంగాణ-చేగుంట

చదువుకునే ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాలకు, చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని పాడుచేసుకోవద్దని చేగుంట ఎస్సై బాలరాజ్ అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేకంగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత ఆంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, విద్యార్థులైన మీరు మీ తల్లిదండ్రులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కలిగించాలని,మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసింది అని,ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల నోడల్ ఆఫీసర్ నీరజ, ఏఎస్ఐ రవీందర్, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేష్ సుధాకర్ రెడ్డి,మనోహర్ రావు, సురేందర్,రేఖ,శారద, రమా, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని ఎస్సై మురళి పేర్కొన్నారు.బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మోడల్ ఈ స్కూల్ జూనియర్ కళాశాల నుంచి టేక్మాల్ చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీ వచ్చి మానవ హారంగా ఏరుపడి ప్రతిజ్ఞా నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఉద్దేశించి ఎస్సై మురళి మోడల్ ఈస్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ విద్యార్థులచే ప్రమాణం చేయించారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టోల్ ఫ్రీ నెం.14500కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, మోడల్ ఈస్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, ఏఎస్సై తుక్కయ్య, సురేష్ మోడల్ ఈస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నార్సింగి పోలీసు ఏఎస్ఐ శంకర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుష్పరిమానాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్,మురళీ మాట్లాడుతూ యువత, చెడు స్నేహాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తును అలవాటు చేసుకుని విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని కోరారు. మాదక ద్రవ్యాలు వాడకం వలన శరీర అవయవాలు చెడిపోతాయని, ఆరోగ్యం దెబ్బతిని అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. మత్తు పదార్థాలు వాడే వ్యక్తులు మానసికంగా చాల కృంగిపోతారని, నాడీ వ్యవస్థ పై ప్రభావం పడి ఆరోగ్యం క్షిణించి జీవితం దయనీయంగా మారుతున్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలక మైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని, తమ జీవితాన్ని బంగారు మయంగా మార్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని, చెడు స్నేహాలకు వ్యసనాలకు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏంఎన్ఓ రామకృష్ణా, పీఈటీ శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ -వెల్దుర్తి

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా మన అందరం కలిసికట్టుగా డ్రగ్స్ నిర్మూలన చేద్దామని వెల్దుర్తి ఎస్సై నవత గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ తూప్రాన్ డీఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది కలిసి మానవహారాన్ని నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్సై నవత గౌడ్ మాట్లాడాతూ డ్రగ్స్‌ను అరికట్టేందుకు అన్ని గ్రామాల్లో ప్రజలు కలిసికట్టుగా ఉండి మాదకద్రవ్యాలను పారద్రోలాలని పిలుపునిచ్చారు. పిల్లలు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.కాలేజీలు స్కూలను డ్రగ్స్ ఫ్రీ ప్రదేశాలుగా మలిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ తీసుకుంటే విద్యార్థుల జీవితాలతో పాటు వారి కలలు కుటుంబాలు కూడా విచ్ఛిన్నం అవుతాయని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఎక్కడైనా మాదక ద్రవ్యాలైన గంజాయి వంటివి కనిపిస్తే మాకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఎంఈఓ యాదగిరి ఉపాధ్యాయుల బృందం పోలీసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నిజాంపేట

మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిర్మూలనకై గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ చేపట్టామని స్థానిక ఏఎస్సై జైపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులచే ర్యాలీ చేపట్టామన్నారు.యువత చెడు దారిన పయనిస్తున్నారని గంజాయి గుట్కా పాన్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని. ఆరోగ్యవంతమైన సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల, ఉపాధ్యాయుల బృందం మహేందర్, రవీందర్ రెడ్డి,రమేష్, అలీ,పోలీస్ సిబ్బందిహెడ్ కానిస్టేబుల్ సునీత, సాయిబాబా, నవీన్,వినోద్, బన్సీలాల్,నాగరాజు, లక్ష్మణ్ గౌడ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్ఐ శంకర్ కళాశాల ప్రిన్సిపాల్ అవినీష్ రెడ్డి పీజీ హెచ్ఎంలు వెంకటేశం విట్టల్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి

- ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో వైద్యం ఉంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.



కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శన ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం సరఫరా చేయాలని స్వరూప నరేందర్ రెడ్డి సూచించారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మిక సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అక్కడున్న సిబ్బందికి సూచించారు. గ్రామాల నుంచి వచ్చే పేద విద్యార్థులు నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో పరిశీలించారు. విద్యార్థులకు అందించే స్నాక్స్‌ను పరిశీలించారు. నాణ్యతలేని స్నాక్స్ అందజేస్తే కోరుకునేది లేదని మండిపడ్డారు.టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడం రోగాలకు నిలయంగా మారిందని వెంటనే శుభ్రంగా చేసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన భోజనం వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ వెల్దుర్తి పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గోగుల కిష్టయ్య,కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ ఫాతిమా,సోషల్ వెల్ఫేర్ వార్డెన్ శ్రీనివాసు, పాల్గొన్నారు.

విద్యాసంస్థలు బంద్ విజయవంతం

వతెలంగాణ-నిజాంపేట





అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగిందనీ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ అన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద,మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నరని, పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చదివించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల,కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. కావున ఈ రోజు బందుకు పిలుపునివ్వడం జరిగింది నిజాంపేట మండలం పాఠశాల యాజమాన్యాలు సహకరించినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ వంశీ, కార్యకర్తలు సతీష్,భాను,ప్రణయ్,వంశీ,ఏసు రాజు కిషోర్ పాల్గొన్నారు

అదుపుతప్పి కారు బోల్తా ఒకరికి గాయాలు

నవతెలంగాణ- కొల్చారం



అదుపుతప్పి కారు బోల్తాపడిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన కొల్చారం మండలం రంగంపేట శివారులో బుధవారం చోటుచేసుకుంది. జోగిపేట వైపు నుండి రంగంపేట గ్రామ సమీపంలోకి రాగానే అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

- మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోని మహంకాళి వీధిలో నూతనంగా సీసీ రోడ్డు,మున్సిపల్ భవనంపై సోలార్ సిస్టం ప్రారంభించడంతోపాటు,10వ వార్డులో నూతన డంప్ యార్డు నిర్మాణానికి తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటుతో మరిన్ని నిధులు తీసుకువచ్చి తూప్రాన్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,కౌన్సిలర్స్ రవి గుప్త, శ్రీశైలం గౌడ్,రఘుపతి, రాజు,నర్సోజి,మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మేనేజర్ రఘువరన్, ఆర్ఐ రమేష్, అకౌంటెంట్ సంతోషి రాణి,దుర్గయ్య జూనియర్ అసిస్టెంట్, కాంగ్రెస్ నాయకులు వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజుగౌడ్, ఉమర్, అనిల్, నర్సింలు, ఎం.నర్సింలు, హజర్, నాగులు, దామోదర్ రెడ్డి, మేస్త్రి శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీకాంత్, రాము, నర్సింగరావు, నాగేష్, సమీర్, పాల్గొన్నారు.

వర్షాల కోసం బతుకమ్మ ఆటలు..



నవతెలంగాణ-గజ్వేల్

గత నెల రోజులుగా వర్షాలు కురవకపోవడంతో బుధవారం గజ్వేల్ మండలం దాతర్‌పల్లి గ్రామంలోని రైతులు, యువజన విభాగం ఆధ్వర్యంలో దేవాలయంలోని శివలింగంకు బిందెలతో నీరు పోసి శుభ్రం చేశారు. మహిళలు బతుకమ్మ ఆటలు ఆడి,పాటలు పాడారు. నెల రోజులుగా వర్షాలు కురువకపోవడం వల్ల రైతులు, ప్రజలు ఊరంతా కలిసి ఊరేగింపు చేశారు. వర్షాలు కురవని సమయంలో మొదటి నుంచి వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ గ్రామంలో నీటి బిందెలతో శివలింగమును శుభ్రం చేశారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యక్తి స్నానం చేసి నీటి బిందెలు తీసుకొని గుడి వద్దకు వచ్చి శుభ్రం చేస్తారు. అదేవిధంగా కప్పను కట్టెకు కట్టి కప్పతల్లి ఆడడం జరిగింది. ఊరంతా కప్పతల్లిని ఊరేగించారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు..



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలోని పలు చోట్ల విద్యుత్ వైర్లు, స్తంభాలు కిందికి ఉండడంతో ప్రమాదకరంగా తయారయ్యాయి. విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇబ్బందులు తప్పడం లేదు.గాలి దుమారాలకు స్తంభాలు వంగిపోతున్నాయి. దాంతో వైర్లు జారడంతో రైతులకు ప్రమాదకరంగా తయారయ్యాయి. కొండపాక మండలం వెలికట్ట శివారులో ఇటీవల గాలి దుమారానికి విద్యుత్ స్తంభం వంగిపోయింది. దాంతో వైర్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. స్తంభాలను సరిచేసి మరమత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు

స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

కాంగ్రెస్ నాయకులు చింతకింది రాజు

నవతెలంగాణ-ములుగు

పదేళ్లుగా ప్రతిపక్ష హోదా లేకుండా చేసి నిండు లోక్ సభలో కాంగ్రెస్ అనే పదమే ఉండకూడదని ఎన్నో ఎత్తు గడలు వేసిన, ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పుడు అసలైన పరీక్ష మొదలు కాబోతుందని, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకింది రాజ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంమైన ములుగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ, భారతదేశంకు స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అని దేశంలో అన్ని వర్గాల ప్రజలను భారత్ జోడో యాత్ర ద్వారా ఒక్కటి చేసిన శ్రీ రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి ఎప్పుడు ఎంతో అవసరమని ఆయన అన్నారు, ప్రభుత్వం సార్వత్రికా ఎన్నికల్లో చేసిన హామీలను హమాలు చూపించే దిశగా రాహుల్ గాంధీ తాను నిర్వహించబోయే ప్రధాన ప్రతిపక్ష హోదాలో సమర్థవంతంగా పనిచేస్తారని అన్నారు, ఈ సమావేశంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, తుర్పింటి రాజు, గోసుల విజయ్,ఎల్లం,నవీన్.అంజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో కొలువైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం 36 వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు, ఉదయం ఆలయ ప్రాంగణంలో గోవులకు పూజలు, గణపతి పూజ, పుణ్యావాచనం, నవగ్రహ పూజలు,నిర్వహించారు. అమ్మవారికి 54 కిలోల తేనె ఉపయోగించి పంచామృత అభిషేకం చేశారు, అనంతరం సామూహిక కుంకుమార్చన,వాసవి పారాయణం, మంత్ర పుష్ప మంగళహారతి తో విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు.

విద్యా ప్రమాణాల మెరుగు కోసం అడుగులు వేయాలి

ప్రధానోపాధ్యాయులు నాయిమా కౌసర్



నవతెలంగాణ-తొగుట

పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావడం హర్షణీయం అని ప్రధానోపాధ్యాయురాలు నాయిమా కౌసర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వెంకట్రావు పేట ఉన్నత పాఠశాలలో గతంలో ఇక్కడ పని చేసిన ఉపాధ్యాయులు ప్రభుత్వం బదిలీల ప్రక్రియ చేపట్టడం వల్ల ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారని అన్నారు. ఇక్కడ కాళీగా ఉన్న పోస్టులలో సాంఘీక శాస్త్రం జి.మనోహర్,జీవశాస్త్రం ఏ.సుధాకర్,తెలుగు ఎం.ఎల్లయ్య, హిందీ కి ఎం శంకర్, వ్యాయమ ఉపాధ్యాయులుగా ఈ కనకయ్య విధులలో చేరారని తెలిపారు. ఈ మారుమూల గ్రామమైన తమ పాఠశాలలో విద్య ప్రమా ణాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తరగతుల బహిష్కరణ

నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం నంగునూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పాఠశాలలను ఏబీవీపీ నాయకులు పాఠశాలల తరగతులను బహిష్కరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అరకొర వసతులతో నడుస్తున్నాయని శానిటేషన్ చేయడానికి సిబ్బంది లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, పుస్తకాలకు విపరీతంగా డబ్బులు లాగేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రైవేట్ పాఠశాలను నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఏబీవీపీ నాయకులు నరేష్, లవకుమార్, దోమల సూర్యం, కృష్ణ ప్రసాద్, గౌరబోయిన రాజు, చంద్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసుల కృషి అభినందనీయం



నవతెలంగాణ-తొగుట


పోలీసు కమిషనర్ చేతుల మీదుగా తమ కూతురు ప్రశంస పత్రం అందుకోవడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు వైష్ణవి సిద్దిపేట పట్టణంలో సిటిజన్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుందని తెలిపారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీలలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. ప్రథమ స్థానం సాధించిన పత్రం సిద్దిపేట పోలీసు కమిషనర్ చేతులమీదుగా అందుకోవడం హర్షణీయం అన్నారు. పత్రం అందించిన సీపీకి, డ్రగ్ నిర్మూలన కోసం పోలీసులు చేస్తున్న కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. అదే విదంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అంటి డ్రగ్స్ నిర్మూలన చేసేందుకు పోలీసులు విద్యార్థులతో గ్రామాలలో, పట్టణాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు

మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణ, పరిసర ప్రాంత గ్రామీణ మహిళలందరికీ ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉచితంగా బ్యూటీషన్ కోర్స్ అందిస్తున్నట్లు ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డేపల్లి స్వరూప రాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కేవలం 30 రోజుల్లోనే కోర్స్ పూర్తి చేసుకుని, సర్టిఫికెట్‌ని అందిస్తామని, ఇంటి వద్దనే ఉంటూ 20 నుంచి 30 వేల వరకు ఆదాయాన్ని సంపాదించుకోవడానికి ఇది చక్కని అవకాశమన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ జిరాక్స్, 2 ఫోటోలతో తమ కేంద్రానికి రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9885885262, 9491995033, 9392643373 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గుడికి ప్రభుత్వ స్థలం ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో సంజీవ రాయ కొండపై వెలసినటువంటి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పది ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ గోవర్ధనగిరి గ్రామ మాజీ ఎంపీటీసీ పెండ్యాల ఐల య్య బుధవారం తాహసీల్దార్ సంజీవ్ కువారకు వినతి పత్రం అందించారు.ఈ గుట్టపై 479 సర్వే నెంబర్లు మొత్తం 85 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని, ఇందులో నుంచి ఆలయ అభివృద్ధికి పది ఎకరాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కిష్టయ్య,బి కొమురయ్య, కోల రాజయ్య, నవీన్, తదితరులు, పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

- డగ్స్ మహమ్మారిని తరిమేద్దాం
- డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం
- గజ్వేల్ ఏసీపీ కే.పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుందని దానికి ఎవ్వరు బానిసలవొద్దని గజ్వేల్ ఏసీపీ కే.పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ఏసిపి కే.పురుషోత్తం రెడ్డి, ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపన్యాసము, పెయింటింగ్, పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపీ కే.పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంత మంది చెడు, మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్య పై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. నరాలు, గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో మాదక ద్రవ్యాల విషయములో మాదక ద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలన్నారు. డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. జూన్ 26వ తేదీ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినంగా ప్రకటించిందన్నారు. అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి, యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మారెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

మాదక ద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాలను కోల్పోవద్దని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించి,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్,గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారని తెలిపారు.యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. చేర్యాల ప్రాంతంలో ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నా,విక్రయాలు జరుపుతున్నా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేర్యాల, మద్దూరు ఎస్ఐ,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యతని సిద్దిపేట రూరల్ సీఐ యం.శ్రీను తెలిపారు. మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ, ర్యాలీ చేపట్టారు.సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను హాజరయ్యారు.మంగళవారం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ సర్టిఫికెట్లు అందజేశారు .అనంతరంనంగునూరు మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజగోపాల్‌పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలకై పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు వివరించారు. స్థానిక తెలంగాణ మోడల్ పాఠశాల నుంచి అంబెడ్కర్ చౌరస్తా వద్ద గల బస్ స్టాండ్‌లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. మాదక ద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు షోకాన్ని నింపవద్దు అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారి నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలి అని తెలిపారు.ఆరోగ్యం పడిపోకుండా ఉండాలంటే మాదక ద్రవ్యాల పట్ల దూరంగా ఉండాలని అన్నారు. అంతకు ముందు విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ జాగ్రత్తలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది రమణారెడ్డి, తాజోద్దీన్, సత్యనారాయణ, రాజు, రాకేష్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. యువత మత్తు పదార్థాలు బానిస కాకూడదని మాదకద్రవ్యాల ముప్పు నేడు సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి ఇది యువతను తప్పుతోవను పట్టించడమే కాకుండా సమాజ నిర్మాణాన్ని కూడా నాశనం చేస్తుందని యువత అక్రమ మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి పాల్పడవద్దని హెచ్చరించారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి పిల్లలకు అవగాహన కల్పించడానికి వారికి సరైన దిశనిర్దేశం చేయడానికి తల్లిదండ్రులు సమయం కేటాయించాలని కోరారు.



మహిళా శక్తి అమలుపై సమావేశం

- జిల్లా కలెక్టర్ మిక్కిలినిని మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం అమలుపై చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ జీవనోపాధిని పెంపొందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలు గరిష్టంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి పాలసీ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15185 యూనిట్లతో 18788 మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఎమ్.యస్ ద్వారా 189 కోట్ల 12 లక్షల రూపాయలతో లబ్ధి చేకూర్చేందుకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఎస్‌హెచ్‌జీ మహిళలకు పాడి గేదలు,ఆవులు,పెరటి కోళ్ళు, పౌల్ట్రీ మదర్ యూనిట్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్, మిల్క్ పార్లర్, కష్టం హేరింగ్ సెంటర్స్, మీసేవ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, మిల్క్ పార్లర్స్, స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్, ఎంఎస్ క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ సోలార్ యూనిట్స్ అందించుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. రొటీన్ గా కాకుండా జిల్లాలో ఏ యూనిట్లను స్థాపించడం ద్వారా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచి మహిళా సంఘాలకు అధిక లాభాలను ఆదించిపెట్టేలా యూనిట్ల ఎంపిక జరగాలని అన్నారు. యూనిట్ల ఎంపిక జరిగేటప్పుడు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ఎంపిక చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ జయదేవ్, జిల్లా అశోక్ సంవర్తకశాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, ఏడీ ఫిషరీస్ మల్లేశం, ఎల్‌డీఎం హరిబాబు, ఈడీఎం ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, జీఎం ఇండస్ట్రీస్ గణేష్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తులో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



నవతెలంగాణ-రాయపోల్,దౌల్తాబాద్

సరైన మార్గదర్శకం లేకుండా తెలిసి తెలియని వయసులో నేటితరం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అతలాకుతలం చేసుకుంటున్న ఎన్నో సంఘటనలను నేటి సమాజంలో చూస్తున్నామని రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్ అన్నారు. బుధవారం రాయపోల్,దౌల్తాబాద్ మండల కేంద్రాలలో మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల చేత అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల సమస్య ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను తాకి బహుముఖ సవాలును విసురుతుంది. మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలతో పోరాడుతున్న వ్యక్తుల నుంచి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాల యొక్క పరిణామాలతో పోరాడుతున్న సంఘాల వరకు, మాదకద్రవ్యాల ప్రభావం చాలా విస్తృతమైనది. ఈ సవాలును పరిష్కరించడానికి ప్రధానమైనది, నివారణ మరియు చికిత్సకు ప్రాధాన్యతనిచ్చే శాస్త్రీయ సాక్ష్యం ఆధారిత విధానాన్ని అవలంబించడం అత్యవసరం ఉందని గ్రహించి డ్రగ్స్ అండ్ క్రైమ్ పై ఐక్యరాజ్యసమితి కార్యాలయం ఈ సంవత్సరం థీమ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల దుర్వినియోగం లేని ప్రపంచాన్ని సాధించడంలో చర్యలు, సహకారాన్ని బలోపే తం చేసేందుకు, ప్రభావవంతమైన ఔషధ విధానాలు సైన్స్, పరిశోధన, మానవ హక్కుల పట్ల పూర్తి గౌరవం, కరుణ మాదకద్రవ్యాల వినియోగం యొక్క సామాజిక, ఆర్థిక ఆరో గ్యపరమైన చిక్కులపై లోతైన అవగాహన కలిగి ఉండాలని ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవ ప్రచారం గుర్తించి ందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఎస్ఓ సుగంధ లత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఆక్రమించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరన్న

నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూధాన్ సీలింగ్ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరన్న డిమాండ్ చేశారు.చేర్యాల మండల కేంద్రంలోని షాదీఖానాలో కొంగరి వెంకట మావో అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి, అందె బీరన్న మాట్లాడారు.కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల ప్రాంతంలో సాధారణ, సన్న చిన్న కారు రైతులను భూములు అమ్ముకోవద్దు భవిష్యత్తులో ఎక్కువ ధర పలుకుతుందని హితవు పలుకుతూనే చేర్యాల ప్రాంతంలో వందల ఎకరాలు భూములను రైతులకు మాయమాటలు చెప్పి తన పేరున, తన కుటుంబ సభ్యుల పేరున పట్టాలు చేయించుకున్నాడని తెలిపారు. పట్టాలు చేయించుకున్న భూములలో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ సీలింగు, భూదానుభూములను సైతం తన ఆధీనంలో ఉంచుకొని రైతులను బెదిరించి మాయమాటలు చెప్పి రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్టర్ అధికారులను ప్రలోభ పెట్టి రికార్డులు మార్పించి పట్టా భూములుగా మార్చుకున్నారని ఆరోపించారు. ఉదాహరణకు చేర్యాల పట్టణ శివారుకు సంబంధించి 1030 సర్వే నంబర్‌లో 7 ఎకరాల ఒక గుంట భూధాన్ సీలింగ్ భూమిని ఆక్రమించుకున్నాడని, ఆక్రమించుకోవడమే కాకుండా స్థానిక అధికారులను లోబర్చుకొని తన ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని భూదాన్ సీలింగ్ భూమిని పట్టా భూమిగా మార్చుకున్న ఘనుడు ప్రతాప్‌రెడ్డి అని అన్నారు.చేర్యాల మండలంలోని ముస్త్యాల,మద్దూరు మండలంలోని రేబర్తి, లద్నూరు,జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బంజర గ్రామాల శివారులలో భూములను ఆక్రమించాడని, చేర్యాల పట్టణంలో 984, 985, 987 సర్వే నంబర్లలో నిబంధనలను తుంగలో తొక్కి వెంచర్ వేసి ప్రజల అవసరాలు అయిన గుడి,బడి,ఆటస్థలాలకు మున్సిపాలిటీకి ఏమాత్రం భూమిని వదిలిపెట్టకుండా ప్లాట్లు చేసి అమ్ముకున్నారని, ఈ సర్వే నంబర్లలో తన పెట్రోల్ పంపు పక్కన ఖాళీగా ఉన్న భూమిని వెంటనే చేర్యాల మున్సిపాలిటీకి అప్పగించాలని, ఈ భూమిని ఇతరులకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నాడని, దీనిని చేర్యాల మున్సిపాలిటీ అధికారులు నిలిపివేసి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా చూడాలన్నారు. చేర్యాలకు కూత పెట్టు దూరంలో గల బీడీ కాలినీ, వావిళ్ళ వంపు సమీపంలో 1030 సర్వే నంబర్ లో 7 ఎకరాల ఒక గుంట భూదాన్ సీలింగ్ భూమిని భూదాన్ సీలింగ్ నిబంధనలకు విరుద్ధంగా పట్టా చేయించుకొని అనుభవిస్తున్న ప్రతాప్ రెడ్డి ఈ భూమికి పట్టాదారుగా అర్హత లేదన్నారు. ఈ భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించాలని, లేనిపక్షంలో రెవెన్యూ అధికారులు ఈ భూముల రికార్డుల నుండి ప్రతాప్ రెడ్డి పేరును తొలగించి వెంటనే ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని కోరారు. లేనిపక్షంలో చేర్యాల ప్రాంతం సీపీఎం పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, ఇతర పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూములపై నిజనిర్ధారణ కమిటీ ద్వారా పరిశీలన చేయించి ఈ భూములను ప్రభుత్వ ప్రజా అవసరాలకు ఉపయోగించుకునే విధంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. జరిగింది.సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పట్టణ కార్యదర్శి పోలోజు కుమారస్వామి,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్,పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,మండల,పట్టణ కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి,ముస్త్యాల ప్రభాకర్ పోలోజు శ్రీహరి, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం,ఎర్ర బోస్ అశోక్,ఆముదాల రంజిత్ రెడ్డి, దర్శనం రమేష్,ఎస్ కనకయ్య, స్వర్గం శ్రీకాంత్, గర్నెపెల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం మహాశివుడికి జలాభిషేకాం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

వర్షాలు సకాలంలో కురువాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్‌లోని పార్థివేశ్వర స్వామి దేవాలయంలో మహాశివునికి పంచామృత అభిషేకాలు, జలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తు మహాశివున్ని వేడుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిస్తేనే పాడిపంటలు బాగా వ డు౦తా య౦న్నార౦. త ద్వారా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ కాబట్టి అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. అందుకే వర్షాలు కురిషి రైతు చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు తుమ్మ శ్రీనివాస్, అంరాది రమేష్, మెతుకు నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

- దేవి రవీందర్



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం కార్యనిర్వాహక అధ్యక్షులు దేవి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామ సర్పంచ్‌లు లేక గ్రామీణ ప్రాంత పాలన వ్యవస్థ గాడి తప్పిందన్నారు. అధికారుల పాలనలో అన్ని అవస్థలే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు గత ఆరు నెలలుగా నిధులు విడుదల చేయకపోవడంతో సఫాయి కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన చెప్పారు. నీటి కొరత కరెంటు కొరత గ్రామాలు శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వీటివల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నట్లు ఆయన అన్నారు. పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నుంచి మనకు రావాల్సిన నిధులు ఇప్పటివరకు చాలా కోల్పోయాం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అవసరాల దృష్ట్యా గ్రామపంచాయతీలకు వెంటనే నిధులు మంజూరు చేసి గ్రామాలపై ప్రత్యేకమైనటువంటి దృష్టి పెట్టి ప్రత్యేక అధికారులు పాలన ఎలా ఉందో పర్యవేక్షణ చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యం

వేరే పనులకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ నిర్వహణ కోసం ప్రభుత్వం ట్రాక్టర్‌ను,నీటి టాంకర్‌ను ఏర్పాటు చేసింది. గ్రామపంచాయతీలో ఏ అవసరమున్న ట్యాంకర్‌ను ఉపయోగించాలి.కానీ కొండపాక గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రైవేటు వెంచర్ యజమానులతో కుమ్మక్కై గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ నీటి ట్యాంకర్‌తో గ్రామపంచాయతీ సిబ్బందితో సహా కొండపాక శివారులోని ఓ వెంచర్‌కు నీటి సరఫరా చేస్తూ పనులు నిర్వహిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కొండపాక శివారులోని రాజీవ్ రహదారికి సమీపంలో ప్రైవేట్ వ్యక్తులు వెంచర్ వేస్తున్నారు. అందులో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగించుకుంటూ పనులు నిర్వహిస్తున్నారు. నిర్వహణ చూడాల్సిన అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీ పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ నిర్వహణ దుర్వినియోగం అవుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

పచ్చి రొట్టె సాగుతో అధిక దిగుబడి..

నవతెలంగాణ-మద్దూరు



పచ్చి రొట్టెల సాగుతో నేల సారవంతమై అధిక పంట దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎండీ సిద్దిక్‌రైతు పొలంలో జీలుగా పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్టె సాగుతో నేల సారవంతమై వేసిన పంట అధిక దిగుబడులు వస్తాయని ఆయన తెలిపారు. వాతావరణం భూ కాలుష్యం కూడా గణనీయంగా తగ్గించవచ్చు అని ఆయన తెలిపారు. పచ్చి రొట్టెలు సాగు చేయడం వల్ల భావితరాలకు ఎలాంటి రసాయనిక ఎరువులు లేని నాణ్యమైన ఆరోగ్యవంతమైన ఆహార పంటలు అందించవచ్చు అని ఆయన తెలిపారు. ప్రతి రైతు మా భూములలో జీలుగా విత్తనాలు చల్లుకుంటే అధిక లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్ రైతులు పాల్గొన్నారు .

చెరువులో పడి మహిళా మృతి



నవతెలంగాణ -ములుగు

కోడలు ఇంటికి రాలేదని అత్త మనస్థాపానికి గురై చెరువులో పడి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా,ములుగు మండలం నర్సాపూర్ గ్రామంలో జరిగింది.ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ మండలం తునికికల్సా గ్రామానికి చెందిన మరిగాల స్వరూప (47) స్వరూప మేనకోడలు అఖిలతో గత మూడు సంవత్సరాల క్రితం కొడుకు స్వామి వివాహమైంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో అఖిల తల్లి గారి ఇంటి దగ్గరనే ఉంటుంది. మండల కేంద్రమైన సింగన్నగూడెం గ్రామానికి స్వరూప ఫంక్షన్‌కు వెళ్ళింది. ఇరువురు మీ కోడలిని మీ ఇంటికి ఇక తీసుకువెళ్లవా అని అడగగా అత్త మనస్థాపానికి గురై మంగళవారం రోజు మధ్యాహ్నం సింగన్నగూడా నుంచి బయలుదేరి నర్సాపూర్ గ్రామ చెరువులో దుంకి చనిపోయింది. కొడుకుకి విషయం తెలవగానే వెళ్లి చూసేసరికి నిజంగానే ఆమె చనిపోయి ఉంది. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

వృద్ధులకు ఎండలో తప్పని పడిగాపులు

నవతెలంగాణ-జగదేవ్‌పూర్



జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల స్థానిక పోస్టు ఆఫీసు వద్ద వృద్ధులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నెలకు ఒక్కసారి పెన్షన్ కోసం వస్తే ఎండలో పడిగాపులు కాయాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నీడ కూడా లేకుండా ఎండలో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ కోసం ఎండలో అవస్థ పడాల్సి వస్తుంది అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కూడా కనీసం పట్టించుకోకుండా వ్యవహరించడం ఏంటని అన్నారు. కనీసం నీడను కూడా ఏర్పాటు చేయకుండా వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు అని అన్నారు. ఓట్ల కోసం వచ్చే సమయంలో వృద్ధులు కనిపిస్తారు కానీ వృద్ధుల సమస్యల కోసం పట్టించుకోరా అంటూ మండిపడ్డారు. స్థానిక నాయకులు లేరా అంటూ మండిపడ్డారు. గ్రామ పంచాయతీ అధికారులు కూడా కనీసం పట్టించుకోవడం లేదు అంటే పాలకులు ఉన్నారా లేరా అంటూ మండిపడ్డారు. గ్రామ పంచాయతీలో అవినీతి కోసం ప్రశ్నించే నాయకులు కనీసం వృద్ధుల సమస్యలు పట్టించుకోరా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైన వృద్ధుల సమస్యల పట్ల ఆలోచించి కనీసం టెంట్ ఐనా ఏర్పాటు చేయాలి అని కోరుతున్నారు.

న్యాయం చేయాలని రైతులు ధర్నా


నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలో సర్వేనెంబర్ 436లో 1ఎకరం14గుంటలు ప్రభుత్వ భూమిని గొట్టే యాదయ్య అనే రైతు ఆక్రమించి సాగు చేస్తున్నారని,అట్టి ప్రభుత్వ భూమిని తాహసీల్దార్ ఎలా పట్టా చేశారని ప్రశ్నిస్తూ తాహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు రైతులు బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ భూమిని ఆ రైతుకు పట్టా చేయడం వల్ల, చుట్టుపక్కల భూముల రైతులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. భూమిని పట్టా చేసుకున్న రైతు, అట్టి భూమి నుంచి మమ్మల్ని రానివ్వడం లేదని ఆరోపించారు. కార్యాలయం నుంచి ఇచ్చినటువంటి పట్టాను క్యాన్సల్ చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఇదే విషయమై పట్టా చేసుకున్న రైతు యాదయ్యని అడిగితే గత పది సంవత్సరాల నుంచి మేమే ఆ భూమిని సాగు చేస్తున్నామని, కావాలని కొంతమంది మాపై కక్షగట్టి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రతి డాక్యుమెంట్ మా వద్ద ఉందని, ఆ పత్రాలతోనే మేము పట్టా చేయించుకున్నామని తెలియజేశారు. తహసీల్దార్ వివరణ: ఈ భూమికి సంబంధించి తాహసీల్దార్ సంజీవ్ కుమార్‌ని నవ తెలంగాణ వివరణ కోరగా పట్టాదారు రైతు తన దగ్గర ఉన్న ధ్రువపత్రాలతో మీ సేవలో అర్జీ పెట్టుకున్నారని, పత్రాలన్నీ పరిశీలించిన తర్వాతే యాదయ్యకు పట్టా చేశామని వివరణ ఇచ్చారు. ధర్నా చేసిన రైతుల వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు ఉన్న తీసుకువచ్చి చూపించాలన్నారు. పట్టా క్యాన్సిల్ చేయడం అనేది మా దగ్గర ఉండదని, జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.


ఉపాధ్యాయుని కృషి మరువలేనిది

నవతెలంగాణ-తొగుట



ఉపాధ్యాయుని కృషి వల్ల చందాపూర్ పాఠశాలకు మొదటి బహుమతి రావడం హర్షనీయం అని ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాల చందాపూర్‌లో తెలుగు భాష పండిట్ అనిశెట్టి సతీష్ కుమార్ ఉపాధ్యాయునిగా రెండున్నర సంవత్సరాలు సేవలందించారని అన్నారు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు ప్రమోషన్ తీసుకొని శ్రీగిరి పల్లెకు బదిలీ వెళ్తున్నారని తెలిపారు. చందాపూర్ విద్యార్థుల పైన ప్రేమతో విద్యార్థిని,విద్యార్థులందరికీ నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందించారు. సతీష్ పాఠశాలకు ఎన్నో రకాల అవార్డ్స్ రావడానికి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసి వారిని ప్రోత్సహించారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉగాది పురస్కారాల్లో సిద్దిపేట జిల్లా స్థాయిలో మొదటి బహుమతి చందాపూర్ పాఠశాలకు రావడానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు, నగేష్, రాజలింగం, అరుణశ్రీ, గంగా తదితరులు ఉన్నారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా నాయి వేముల




నవతెలంగాణ-సిద్దిపేట

ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం,న్యూ నాయి బ్రాహ్మణ సేవా సంఘాల జిల్లా అధ్యక్షునిగా నాయి వేముల కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యనారాయణ, జనగామ సతీష్‌లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా కౌకూరు స్వామి, కోశాధికారిగా కోత్వాల్ విజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోనీ ప్రతి మండలం నుండి ఒక్కరి చొప్పున కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేముల కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా సభ్యులు,కమిటీ సభ్యులు, జిల్లాలో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలోని నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని, నాయి బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతన సంఘాన్ని సన్మానించారు.

దొంగిలించిన బైక్‌లు స్వాధీనం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో బైక్‌లను దొంగతనం చేస్తూ అమ్ముకుంటున్న వ్యక్తి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీపీ.డాక్టర్ బి.అనురాధ తెలిపారు. బుధవారం సీపీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె అడిషనల్ డీసీపీ మల్లారెడ్డితో కలసి మాట్లాడుతూ సిద్దిపేట పట్టణానికి చెందిన వితకాల రవికుమార్ బైక్ మార్చి 23వ తేదీన పోయిందని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం ఉదయం సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా,నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కుమ్మరి సాయి కుమార్ అనుమానాస్పదంగా కనపడడంతో అతన్ని పట్టుకుని విచారించగా,9 జిల్లాలలో 19 బైక్‌లను దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడని, అతను ఇచ్చిన సమాచారం మేరకు ఆ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతను 2020 నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 దొంగతనం కేసులతో పాటు, సుల్తాన్ బజార్, పెట్ బషీర్‌బాగ్, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి చెంచల్ గూడ, నిజామాబాదు, చెర్లపల్లి జైలులలో శిక్ష అనుభవించి వచ్చినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 19 బైక్‌లతో పాటు,రూ.45 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరస్తున్ని చాకచక్యంగా పట్టుకున్న వన్ టౌన్ సీఐ లక్ష్మీ బాబు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్‌టౌన్ ఎస్ఐ నరసింహారావు తదితరులకు త్వరలోనే రివార్డు అందజేస్తామని తెలిపారు. ప్రెస్‌మీట్‌లో సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ సీఐ లక్ష్మి బాబు తదితరులు పాల్గొన్నారు

చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి

- జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ
- లక్ష్యాన్ని ఎంచుకోవాలి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట

చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, మీ జీవితంలో వాటి భారిన పడకుండా, తల్లిదండ్రులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీని జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం జారీచేసిన "డ్రగ్స్‌కి నో చెప్పండి" తెలిపే గోడపత్రిక, టీ షర్ట్‌ను ఆవిష్కరించారు. జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మిషన్ పరివర్తన వాల్ ఫ్లెక్సీపై సంతకాల సేకరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడు అలవాట్ల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ కి సంబంధించి చెడు అలవాట్లు, వ్యసనాల గురించి, నార్కోటిక్ మాదక ద్రవ్యాల గురించి కావచ్చు, వీటన్నికి సంబంధించి నిర్మూలనకి ఎన్నో చట్టాలు ఉన్నాయని తెలిపారు. వీటి మీద అవగాహన ప్రతి విద్యార్థి కల్పించుకోవడం ఎంతో అవసరమని, చెడు అలవాట్లు బారిన పడకుండా మీకంటూ ఒక లక్ష్యాన్ని పెట్టుకొని, ఆ లక్ష్యం దిశగా మీరు కృషి చేయాలని సూచించారు. ఖాళీగా ఉన్న టైంలో మీకు నచ్చిన ఒక అలవాట్లు ఎంచుకొని అది ఆటలు, న్యూస్ పేపర్ చదవడం ఇలా ఏదో ఒకటి అలవాటులో బిజీగా ఉంటే అక్కడే సగం వ్యసనాల బారిన పడకుండా అవుతుందని అన్నారు.జిల్లా పరిపాలన,పోలీస్ తరపున పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని,మాదకద్రవ్యాలు రవాణా గ్రూప్స్, ఎక్కడైనా డ్రగ్స్ సప్లై ఇస్తున్నారు, అమ్ముతున్నారని తెలిస్తే వెంటనే మా టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ ర్యాలీలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీనివాసమూర్తి, డిఆర్డిఏ జయదేవ్ ఆర్యా, జూనియర్ కళాశాల అధ్యాపకులు,నాయకులు,విద్యార్థులు, యువత,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- రాయపోల్

మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని బేగంపేట ఎస్ఐ భువనేశ్వర్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు. నేడు మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బేగంపేట పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసము, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మాదకద్రవ్యాల విషయములో మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుబ్బాక

మత్తు పదార్థాల నిర్మూలన కోసం కృషి చేద్దామని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని సీఐ పీ.శ్రీనివాస్ కోరారు.డ్రగ్స్,గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు.మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల వినియోగం,వాటి అక్రమ రవాణాకు వ్యతిరేకంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్) విద్యార్థులతో దుబ్బాక పోలీస్ స్టేషన్ నుండి పట్టణ వీధుల గుండా అవగాహన ర్యాలీని నిర్వహించారు.తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలపై నిఘా ఉంచాలన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు.ఈ అవగాహన ర్యాలీలో దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు,ఏఎస్ఐ బిక్యా నాయక్,హెడ్ కానిస్టేబుల్ హరిసింగ్,స్టేషన్ సిబ్బంది,టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పీఈటీ మహేష్,ప్రకాష్,ప్రశాంత్,పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం, డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని తొగుట సిఐ ఎస్కె లతీఫ్ అన్నారు. బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గాంధీ విగ్రహం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో, పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఉపన్యాసం, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల,తొగుట ఉన్నత పాఠశాలలలో ఉపన్యాసం,పెయింటింగ్‌లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ పత్రాలు అందించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల,పాఠశాల యాజమాన్యాలకు సూచించారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలన్నారు.ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న యువత కొంత మంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు,గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని,వారిపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందన్నారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు,గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో,పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో యువతను దూరంగా ఉంచాలని సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని అన్నారు. జూన్ 26వ తేది మాదకద్రవ్యాల దుర్వి నియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంత ర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాం రెడ్డి, ఎడ్ కానిస్టేబుల్ మల్లేశం, పోలీస్ సిబ్బంది కర్ణాకర్, రమేష్, సత్యనారాయణ, విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ -మర్కుక్

డ్రగ్ మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు చేస్తుంది. డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యతని మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి అన్నారు.బుధవారం మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా మర్కుక్ ఎస్ఐ ఆధ్వర్యంలో మర్కుక్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు,గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.జూన్ 26వ తేది మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులున్నారు

నవతెలంగాణ-బెజ్జంకి

మత్తు పదార్థాలు భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతాయని వాటిని పూర్తిగా అరికట్టాలని పోలీసుల అధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఎస్ఐ క్రిష్ణారెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది,బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థులు హాజరయ్యారు.















నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

డ్రగ్స్ రహిత సమాజాన్ని భవితరాలకు అందించేందుకు మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యతగా పనిచేయాలని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసి ఉందన్నారు. కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సర్కిల్ ఎస్ఐలు మహేష్, తిరుపతి, వివేక్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల వెంటనే పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలిన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా రూ.21,000/-లు వేతనాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంట్రాక్ట్ పరిధిలో కొనసాగుతున్న వారిని పేర్మినెంట్ చేయాలని కనీస వేతన రూ.26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రహమాన్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు .ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ పేమెంట్ తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. పట్టణాలలో, నగరాలలోని ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.60ని విడుదల చేసి కేటగిరీల వారీగా వేతనాలను రూ.15,600 లు, రూ.19,600 లు, రూ.22,750 లుగా నిర్ణయించింది అని తెలిపారు. పెరిగిన జీవితాన్ని అమలు చేయాలని అలాగే పెరిగిన నిత్యవసర ధరలతో పోలిస్తే కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందని వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు. పిఎఫ్,ఈఎస్ఐ కల్పించాలని అన్నారు అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు కోసం రూ.30 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలును పరిష్కరించి వారి న్యాయం చేకూర్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల,శోభ జిల్లా కమిటీ సభ్యుడు రాళ్ల బండి భాస్కరు, యూనియన్ నాయకులు రాజయ్య, మహేష్ రాజు, బాలవ సంతోష్, తదితర మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

పోటీల్లో తుక్కాపూర్ విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-తొగుట



అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలలో తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు వైష్ణవి మొదటి బహుమతి పొందారు. బుధవారం సిద్దిపేట కమీషనర్ డాక్టర్ బి.అనురాధ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకొని అందరి మన్ననలు పొందారు. సిద్దిపేటలోని సిటిజన్స్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వైష్ణవి చదువుతో పాటు కోకరికులర్ విభాగాల్లో రాణిస్తూ తన ప్రతిభను చాటుతుంది. తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు ఉప్పలయ్య, మహేశ్వరిల కూతురు వైష్ణవి సాదించిన బహుమతి పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎంతో మంది మంచి నైపుణ్యాలను కలిగి ఉంటారన్న నిజాన్ని వైష్ణవి నిరూపించిందని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకొనిరావాలని ఆకాక్షించారు. కూతురు విజయం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

- అధికారులు అలసత్వం వీడాలి
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసి పాటుపడదామని, అధికారులు అలసత్వం వీడాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక పరిధిలోని ఐఓసీ భవనంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్ష తన జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి హాజరైనారు. వివిధ శాఖల అధికారుల పనితీరుపై సమీక్షించారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి.పలు శాఖల అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా దుబ్బాకను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.పక్క నియోజకవర్గాలతో పోల్చితే అభివృద్ధిలో దుబ్బాక వెనకబాటులో ఉందని,ఒక ప్రణాళిక బద్ధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.రాజకీయ కోణంలో చూడకుండా ప్రజా క్షేమమే పరమావధిగా కలిసి పని చేయాలన్నారు. అధికారులు అప్రమత్తంగా పని చేయాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉంటూ అధికారులు అప్రమత్తంగా పని చేయాలన్నారు.అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని రకాల పథకాలను ప్రజలకు అందించే విధంగా అభివృద్ధి ఎజెండాను అమలు చేస్తామన్నారు.ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీలు కడతాల రవీందర్ రెడ్డి,రణం జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్,డీపీఆర్ఓ రవికుమార్,జిల్లా స్థాయి,నియోజకవర్గ పరిధిలోని పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతుల సమయంలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



ఒకటి కంటే ఎక్కువ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఒక సబ్జెక్టుకి ఐచ్చికత తెలిపిన దరిమిలా, మిగతా పోస్టులలో ఉత్పన్నమైన ఖాళీలలో తక్షణమే పదోన్నతులు కల్పించి, నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీపీటీఎఫ్. జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం డీఈవో శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎస్ హెచ్ఎం పోస్టులను అప్గ్రేడ్ చేసి బీఈడీ అర్హత కల్గిన ఉపాధ్యాయులకు కూడా ఈ షెడ్యూల్‌లోనే పదోన్నతి అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఎస్ జీటీ బదిలీలలో 1300 మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ అయ్యే ఉపాధ్యాయులు ఆప్షన్స్ ఇవ్వడం ఇబ్బందిగా మారుతుందని, అందువలన ఆన్లైన్లో కాకుండా ఆఫ్లైన్లో నిర్వహించాలని కోరినట్లు తెలిపారు.స్పౌజ్ నిబంధనలు పాటించాలని కోరడం జరిగిందని,తెలుగు,హిందీ,పీడీ మిగిలిన అప్ గ్రేడేషన్ పోస్టులలో అభ్యర్థులు ఉన్నందున వారితో భర్తీ చేయాలని అడిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యస్ నరేందర్, కార్యదర్శి జి.శివాజీ, జిల్లా కౌన్సిలర్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు లబ్దిదారులకు అందజేయండి



- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల కోసం పేద లబ్దిదారులు ఎదురు చూస్తున్నారని వెంటనే అందజేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మొదటి వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు అన్నారు. బుధవారం ప్రకటనలలో తెలిపారు. ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంత కష్టమైందో కేసీఆర్ గుర్తించి నిరుపేద ఆడపిల్లలకు మేన మామ గా బాధ్యత తీసుకొని ఒక లక్ష నూటపదహారు రూపాయలు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. ఆర్థిక తోడుతో ఈ కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం తీసుకొని రావడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెక్కుల పంపిణీ చేయడం నిలిపివేశాల న్నారు.సంబంధిత అధికారులు త్వరితగతిన నిర్ణయం తీసుకొని వెంటనే చెక్కుల మంజూరు చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో నాగమల్ల రమ్య సంతోష్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సంద ర్భంగా వారి ఆర్థిక సహాయముతో అభయ ంజ్యోతి మానోవికాస కేంద్రంలోని విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షురాలు వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నిరుపేదలకు తమకు తోచిన విధంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరేశం, పాఠశాల సిబ్బంది జోజి , తదితరులు పాల్గొన్నారు

ఈటల రాజేందర్‌ను కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నిజాంపేట



మల్కాజ్గిరి ఎంపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్‌ని ఢిల్లీలో మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి, నిజాంపేట్ జెడ్పీటీసీ పంజ.విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా ఈటెల రాజేందర్‌ని కలిసి శుభాభినందనలు తెలిపారు. తరువాత మెదక్ నియోజక వర్గంలో పార్టీ గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని, మెదక్‌లో పార్టీనీ మరింత బలోపేతం చేయాలని పార్టీ కార్యకర్తలు,నాయకులతో అటు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని ఈటెల రాజేందర్ విజయ్ కుమార్‌తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. వారితో బీజేపీ సీనియర్ నాయకులు జె.శంకర్ గౌడ్, భరత్ కుమార్‌లు ఉన్నారు.

పేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం పెద్ద శంకరంపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల ఏబీవీపీ నాయకులు దినేష్ రాము అనిల్ శేషు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్ రావుకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట: ఢిల్లీలో మెదక్ పార్లమెంట్ సభ్యులగా రఘునందన్‌రావు ప్రమాణస్వీకారం సంద ర్భంగా సిద్దిపేట పట్టణ అధ్యక్షులు కోడూరు నరేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి,శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ కేంద్ర ప్రభు త్వ నిధులతో సిద్దిపేటను అభివృద్ధి చేయాలని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సిద్దిపేట పట్టణం నుండే మొదలు పెట్టాలని కోరినట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ఇచ్చిన మెజారిటీని మరు వలేనిదని, అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో సిద్దిపేట పట్ట ణాన్ని ముందుకు తీసుకెళ్లేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ -దుబ్బాక



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఇటీవలే ప్రమాదంలో మరణించిన దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దండబోయిన పర్శరాములుకు రూ.2 లక్షల ప్రమాద బీమా మంజూరైంది.ఈ చెక్కును వారి కుటుంబ సభ్యులకు దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం అందజేశారు.ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమి రెడ్డి, నారా గౌడ్,మాజీ సర్పంచ్ కాస నాగభూషణం పలువురున్నారు

తడి, పొడి చెత్తతో ఎరువుల తయారీ

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



ఇంటి యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని లేదా ఇంటి స్థలం కలిగి ఉంటే ఇంట్లోనే తడి చెత్తతో ఎరువు తయారు చేసుకోవచ్చని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని నాలుగో వార్డ్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒకరు ఎరువును తయారుచేసి మొక్కలకు వాడుకోవచ్చని తెలిపారు. పొడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందిస్తే రీసైక్లింగ్ లేదా రియూజ్ చేసుకోవచ్చని,సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని అన్నారు. మార్కెట్‌కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్లో బదులు సంచులను వాడాలని,ఇక నుంచి చెత్త వేరు చేసి ఇవ్వకపోతే జరిమాన విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనిత రెడ్డి, కమీషనర్ మల్లిఖార్జున్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ అధికారి వెంకటేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భర్త ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం



నవతెలంగాణ-చేర్యాల

భర్త ప్రోత్సాహం,తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది ఓ యువతి చేర్యాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సరితగౌడ్ పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించింది. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలోనే కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్‌డీ చేస్తూనే సరితగౌడ్ 2024లో వెలువడిన నోటిఫికేషన్‌లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది.ఈ సందర్భంగా సరితగౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన విజయం వెనుక తన భర్త డాక్టర్ బందారం వెంకటేశ్వర్లుగౌడ్, తల్లిదండ్రులు అనసూర్య సత్యనారాయణగౌడ్‌ల ప్రోత్సాహం, అన్నదమ్ముల సహకారాన్ని మరువలేనన్నారు. ఈ మేరకు తమకు పూర్తి సహకారం అందించిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కూతటి భాస్కర్, డాక్టర్ పి.మురళీధర్ రెడ్డిలు ఎంతో ప్రోత్సహించడంతో పాటు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చార న్నారు. పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని ప ల ు వ ు ర ు గ్రా మ స్థ ు ల ు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో సరిత గౌడ్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. పేదరికంలో జన్మించినప్పటికి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గొప్పవిషయమని తెలిపారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నవతెలంగాణ-తూప్రాన్





అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తూప్రాన్ పోలీస్ సబ్‌డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాఠశాలల,కళాశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీస్ శాఖతోపాటు, మున్సిపల్ చైర్ పర్సన్, చైర్మన్, రెవెన్యూ అధికారులు ,మున్సిపల్ అధికారులు,ఉపాధ్యాయులు,కళాశాల అధ్యాపకులు భారీ సంఖ్యలో పాఠశాలల,కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ ప్రధానంగా మెదడుపైన,కేంద్ర నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతుందన్నారు. డ్రగ్స్ వాడితే శరీరంలో ఇతర వ్యవస్థల పైన విపరీతమైన ప్రభావం చూపి, చివరకు మరణాలకు కారణం అవుతాయన్నారు. మాదకద్రవ్యాలు విక్రయించే దళారులు యువతను,విద్యార్థులను మత్తులోకి ఉసిగొల్పి,డ్రగ్స్ బానిసలుగా తయారుచేస్తున్నారన్నారు.చిన్న చిన్న పట్టణాల్లో మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం విస్తరిస్తూ ఉన్నదని,కావున దీన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ యువత విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని,గుట్కాలు మత్తు పదార్థాలు విక్రయించే, చలామణి అయ్యే ప్రాంతాల సమాచారం పోలీసులకు తెలియజేయాలన్నారు. డ్రగ్స్ విక్రయించిన, అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దళారులను హెచ్చరిం చారు.ఎక్సైజ్ శాఖ సిబ్బంది నాటు సారా,గంజాయి నిర్మూలించాలని ఫ్లెక్సీలను ప్రదర్శించి నినాదాలు చేశారు. తూప్రాన్ ప్రభుత్వ పాఠశాల నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,నర్సాపూర్ ఐలాండ్ చౌరస్తాలో అధికారులు మాట్లాడారు. మాదకద్రవ్యాలు ఎవరైనా కొనుగోలు చేస్తే వారి సమాచారం పోలీస్ వారికి అందజేస్తామని, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తామని,ప్రతి ఒక్కరు డ్రగ్స్ వాడకుండా కృషి చేస్తామని, డ్రగ్స్ రహిత తూప్రాన్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం,అక్రమ రవాణా రోజురోజుకు పెరిగిపోకుండా నిర్మూలించా లన్నారు. విద్యార్థులు, యువకులు వాటి బారిన పడకుండా ఉండడానికి సమాజంలో ఉన్న ప్రతి పౌరునికి, విద్యార్థులకు, యువతకి, తల్లిదండ్రులకి బాధ్యత ఉన్నదన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ మార్గాల్లో ఉత్పత్తి రవాణా జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత పోలీసు వారిపై ఉందని,వారికి సహకరిస్తామన్నారు.తూప్రాన్ ఆర్డీవో మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బాగా దెబ్బతింటుందన్నారు. జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బతిని శరీరం దెబ్బతింటుందని, వారిపై విపరీతమైన ఒత్తిడి పెరిగి చివరకు అది పూర్తిగా పనిచేయని స్థితికి పడిపోతుందన్నారు.ఊపిరితిత్తుల పనితీరు మందగించి నీరసంగా ఉండి, గుండె పనితీరులో మార్పులు తలెత్తును అని తెలిపారు. రక్తనాళాలు కృషించిపోయి రక్త ప్రసరణకు ఆటంకం కలిగి,గుండె పనితీరు దెబ్బతిని, అకస్మాత్తుగా గుండె ఆగి పోవునన్నారు. జ్ఞాపకశక్తి క్షీణించి, ఏకాగ్రత లోపించునన్నారు. వీటితో పాటు మూర్ఛ,పక్షవాతం వంటివి వచ్చే ప్రమాదం నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి,తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, ఎమ్మార్వో విజయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ఖాజామోహినుద్దీన్, తూప్రాన్ ఎస్ఐ శివానందం, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్,రవిగుప్త, నర్సోజి, కవిత రఘుపతి,రాజు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నాగరాజుగౌడ్, ఉమర్,నర్సింగరావు,నర్సింలు నగేష్, హజర్,సత్యనారాయణ, నర్సింలు, రాము, శ్రీకాంత్ ,నాగులు , పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు,

నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కేసే..



నవతెలంగాణ -వెల్దుర్తి:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ నవత గౌడ్ హెచ్చరించారు. బుధవారం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేకుండా అక్రమంగా మండల పరిధిలోని అల్డి వాగు నుండి ఇసు కను తరలిస్తున్న నరేం దర్ కు చెందిన ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలిం చినట్లు తెలిపారు.

జీలుగు పంట పరిశీలన



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామ పరిధిలో రైతులు వేసినటువంటి రైతుల క్షేత్రాలను సహాయ వ్యవసాయ సంచాల కులు వసంత సుగుణ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట పంటలను పండించి భూమిలో కలియదున్నడం వల్ల భూమిలో పోషకాలు పెరిగి పంటల దిగుబడి పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు రైతులతో ఈ వర్షాకాలంలో వేస్తున్నటువంటి వివిధ పంటల యజ మాన్య పద్ధతుల గూర్చి ఎరువుల యాజమాన్యం గురించి చీడపీడల నివారణ గూర్చి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత గ్రామ రైతులు పాల్గొన్నారు

ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీటీసీ



నవతెలంగాణ-తొగుట

ఉన్నత పాఠశాలను ఎంపీటీసీ కంకణాల నర్సింలు సందర్శించారు. బుధవారం మండలంలోని జెడ్పీ హెచ్ఎస్ వెంకటరావుపేట పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మౌలిక వసతులు,మూత్రశాలలు,నల్ల కనక్షన్ గురించి, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.